
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 07, ఏప్రిల్ 2026 | 16 పేజీలు





## భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి...

2లో

# జిల్లాలో విచ్చలవిడిగా అబార్షన్‌లు..?



- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పలువురు వైద్యులు
- కనీస తనిఖీలు చేయని సంబంధిత అధికారులు
- లింగ నిర్ధారణ చేసి పిండాన్ని తొలగిస్తున్న వైనం
- సంబంధిత అధికారుల కనుసైగల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు

2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పలువురు వైద్యులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అకారణంగా విచ్చలవిడిగా అబార్షన్‌లు చేస్తున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం లింగ నిర్ధారణ చేయడం నేరం అని అనేక అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లాలోని కొంతమంది దుర్బుద్ధి కలిగిన వైద్యులు కాసులకు కక్కుర్తి పడి లింగనిర్ధారణకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇతర జిల్లాల నుండి వచ్చి మరీ అబార్షన్‌లు చేయించుకుంటున్నారని ప్రజలు అంటున్నారు.

## ఎస్సారెస్పి కెనాల్‌లో మృతదేహం లభ్యం



2లో







# దొంగే దొంగంట ఈశ్వర..

### దుర్గేశ్వర ఆలయ పాలక కమిటీలో లుకలుకలు..



2లో

### ఇష్టారాజ్యాంగ వ్యవహారిస్తున్న చైర్మన్‌పై తిరుగుబాటు..

- అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు, పూజారులు..
- ఆలయ అభివృద్ధి పేరుతో అక్రమార్జన అంటూ ఆరోపణలు..
- పార్టీకి తాలనొప్పిగా మారుతున్న మడిపెల్లి మాటలు

వరంగల్ క్రైం ఎప్రిల్ 6 ప్రభాతవార్త : దొంగే దొంగన్నట్టు చందంగా మారింది వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దుర్గేశ్వర స్వామి ఆలయ పాలక కమిటీ సభ్యుల వ్యవహారం. ఆలయ చైర్మన్ భర్త భక్తులతో కమిటీ డైరెక్టర్లతో పూజారులతో దురుసుగా ప్రవర్తించడం ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతోంది. ఆలయ అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు డైరెక్టర్లు భహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఆలయానికి వస్తున్న భక్తులతో పూజారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని తిరుగుబాటు చేస్తున్నారు. గత శతాబ్దాల కాలంగా ఆలయ కార్య నిర్వహణలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఆలయానికి అనుబంధంతో ఉన్న భక్తులు చెబుతున్నారు. ఈ మధ్యనే నూతన కమిటీ ఏర్పాటు అయ్యాక చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలతో ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందని వాపోతున్నారు.



# దొంగే దొంగంట ఈశ్వర..

దుర్గేశ్వర ఆలయ పాలక కమిటీలో లుకలుకలు..

ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్న చైర్మన్‌పై తిరుగుబాటు..

అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు, పూజారులు..

ఆలయ అభివృద్ధి పేరుతో అక్రమార్జన అంటూ ఆరోపణలు..

పార్టీకి తాలనొప్పిగా మారుతున్న మడిపెల్లి మాటలు

**వరంగల్ క్రైం ఎప్రిల్ 6 ప్రభాతవార్త :** దొంగే దొంగన్నట్టు చందంగా మారింది వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దుర్గేశ్వర స్వామి ఆలయ పాలక కమిటీ సభ్యుల వ్యవహారం. ఆలయ చైర్మన్ భర్త భక్తులతో కమిటీ డైరెక్టర్లతో పూజారులతో దురుసుగా ప్రవర్తించడం ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతోంది. ఆలయ అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు డైరెక్టర్లు భహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఆలయానికి వస్తున్న భక్తులతో పూజారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని తిరుగుబాటు చేస్తున్నారు. గత శతాబ్దాల కాలంగా ఆలయ కార్య నిర్వహణలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఆలయానికి అనుబంధంతో ఉన్న భక్తులు చెబుతున్నారు. ఈ మధ్యనే నూతన కమిటీ ఏర్పాటు అయ్యాక చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలతో ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందని వాపోతున్నారు. చారిత్రాత్మక ఆలయాన్ని ప్రాకారాలు తొలగించడం అవసరం లేని గోడలు తొలగించి నిర్మాణాలు చేపట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఆలయానికి సంబంధించిన భవనాన్ని ఈవో తో కలిసి ఏకపక్ష నిర్ణయం తీసుకొని నచ్చిన వారికి కిరాయి ఇవ్వడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కమిటీ డైరెక్టర్లకు సైతం సమాచారం లేకుండా ఏం అభివృద్ధి చేస్తున్నారో పెదవి విరుస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం ఆలయంలో జరిగే అవినీతిపై సామాజిక మాధ్యమంలో ప్రచారం జరిగింది. ఆ విషయాన్ని పాత్రికేయుల సమావేశంలో ఖండించే ప్రయత్నం చేసిన చైర్మన్ కు సొంత ఆలయ కమిటీ సభ్యుల నుండి తిరుగుబాటు ఎదురయ్యింది. భక్తులతో పాటు డైరెక్టర్లపై పూజార్లపై సైతం పెత్తనం చేస్తూ దుర్భాషలాడుతున్నారని పాత్రికేయుల సమావేశం సాక్షిగా ప్రశ్నించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సామాజిక మద్యమంలో ప్రచారం చేసిన వ్యక్తులపై ప్రశ్నించిన పాత్రికేయులపై కేసు పెడతానంటూ చైర్మన్ భర్త బెదిరించడం చర్చ నీయాంశంగా మారింది. స్థానిక మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టుగా ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు ఆలయ చైర్మన్ దంపతులు స్థానిక మంత్రి కొండా దంపతులను సైతం ఈ వ్యవహారంలోకి లాగే ప్రయత్నం చేశారు. కొండా దంపతులు ప్రెస్ మీట్ పెట్టమంటేనే పెడుతున్నట్టుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయమన్నట్టుగా ప్రచారం చేయడం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీసింది. చైర్మన్ భర్త చేసిన వ్యవహారం తప్పుల తడకైనా సరిదిద్దుకునే ప్రయత్నం మానేసి ఈ గొడవలోకి కొండ దంపతులను లాగడం ఏంటని పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దేవాలయ చైర్మన్ పదవి చేపట్టి అనతి కాలంలోనే భక్తులతో ఆలయ పూజారులతో కమిటీ డైరెక్టర్స్ తో వివాదాలు పోసుకున్న మడిపల్లి దంపతులకు తీరు ప్రశ్నార్థకంగా మారింది. ఆలయ ప్రతిష్ట భంగం కలిగించిన చైర్మన్ మడిపల్లి దంపతులను ఆ పదవి నుంచి తొలగించాలన్న డిమాండ్స్ వినిపిస్తున్నాయి. మొత్తానికి దుర్గేశ్వర ఆలయానికి చుట్టుకున్న రాజకీయ రంగు ఎటువైపు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.





# జిల్లాలో విచ్చలవిడిగా అబార్షన్‌లు..?

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పలువురు వైద్యులు

కనీస తనిఖీలు చేయని సంబందిత అధికారులు

లింగ నిర్ధారణ చేసి పిండాన్ని తొలగిస్తున్న వైనం

సంబందిత అధికారుల కనుసైగల్లోనే జరుగుతున్నట్లు ఆరోపణలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పలువురు వైద్యులు ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా అకారణంగా విచ్చలవిడిగా అబార్షన్‌లు చేస్తున్నట్లు పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం లింగ నిర్ధారణ చేయడం నేరం అని అనేక అవగాహన సదస్సులు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లాలోని కొంతమంది దుర్బుద్ధి కలిగిన వైద్యులు కాసులకు కక్కుర్తి పడి లింగనిర్ధారణకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇతర జిల్లాల నుండి వచ్చి మరీ అబార్షన్‌లు చేయించుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. వైద్యులను దేవుళ్లుగా భావించే ఈ సమాజంలో కొంతమంది వైద్యులు అవేవి పట్టించుకోకుండా తల్లి గర్భంలోనే పిండాన్ని చిదిమేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఇంతా జరుగుతున్న సంబందిత శాఖ అధికారులు కనీసం తనిఖిలు చేసి కేసు నమోదు చేసిన దాఖలాలు లేవు. సంబందిత ఆసుపత్రులకు, సంబందిత శాఖ అధికారి మధ్య లోపాయకార ఒప్పందాలు ఏమైనా ఉన్నాయా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కొన్ని ఆసుపత్రులు ప్రత్యేకంగా అబార్షన్‌ల మీదనే ఆదారపడడం విస్మయానికి గురిచేస్తుంది. మద్యాహ్నం సమయం లో స్కానింగ్‌లు నిర్వహించి రాత్రి సమయంలో అబార్షన్‌లు చేసి ప్రజల నుండి భారీగా దండుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో జిల్లాలో అబార్షన్‌లు జరుగుతన్నాయనే విషయం తెలిసిన వెంటనే ముమ్మర తనిఖిలు నిర్వహించి సంబందత వైద్యులపై చర్యలు తీసుకున్నారని ప్రస్తుతం దానికి భిన్నంగా జిల్లాలో పరిస్థితి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యుడు ఇలాంటి దురగతాలకు పాల్పడడంతో కేసుల పాలైనా తన బుద్ది మాత్రం మారలేదు. మరల అబార్షన్‌లకు పాల్పడుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. తూతూ మంత్రంగా చేసే తనిఖీలో అధికారులు సదరు ఆసుపత్రికి వెళ్లకముందే విషయం ఆసుపత్రికి ఎలా చేరుతుందోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు. తక్షణమే అకారణంగా అబార్షన్‌లకు పాల్పడే వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుడుతున్నారు. మహిళ గర్భందాల్చిన తర్వాత సదరు మహిళ ఆరోగ్యం సహకరించకపోవడంతో సంబందిత ఎంటిపి సర్టిఫికెట్ కలిగిన వైద్యులు మహిళకు 24 వారాల దాటిన తర్వాత కమిటీ నిర్ణయం మేరకు ఇద్దరు గైనకాలజిస్ట్ వైద్యుల సూచనల మేరకు అబర్షాన్‌లు చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా పలువురు వైద్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అకారణంగా గర్భవిచ్ఛిత్తికి పాల్పడుతున్నారు. జిల్లాలో అబార్షన్‌లపై జిల్లా వైద్యశాఖ అధికారిని వివరాలకై ఫోన్ చేయగా ఫోన్ ఎత్తడం లేదు.

# ఎస్సారెస్పి కెనాల్‌లో మృతదేహం లభ్యం

సంగెం ప్రభాతవార్త



సంగెం మండల పరిధిలో తీగరాజుపల్లి గ్రామ సమీపాన గల శివాలయం వద్ద గల ఎస్సారెస్పి కాకతీయ మేన్ కేనాలో మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనులకు వెళుతున్న స్థానిక రైతులు ఎస్సారెస్పి కెనాల్‌లో మృతదేహాన్ని గుర్తించి గ్రామ సర్పంచ్‌కు తెలియపరచడం జరిగింది. సర్పంచ్ గోపాల్ మాకు సమాచారం అందిచడంతో రెస్క్యూటీం ద్వారా మృతదేహాన్ని బయటకి తీసి అది మహిళా మృతదేహంగా గుర్తించడం జరిగింది. వయస్సు 30 నుండి 35 ఏండ్లుగా ఉంటుందని, ఎల్లో కలర్ పంజాబి డ్రస్, రెడ్ కలర్ ప్యాంట్ వేసుకుని సుమారు 5 అడుగుల ఎత్తు ఉందని, మెడపై నల్లటి మచ్చలున్నాయని తెలిపారు. ఎవరికైనా మహిళ గురించి తెలిస్తే సంగెం పీఎస్ 8712685023 కాల్ చేయాలని తెలిపారు. మృతదేహాన్ని బద్రపరచటానికి వరంగల్ ఎంజీఎం మార్చురీకు పంపి ధర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.



# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం..


ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నా మని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# వరంగల్‌లో అక్రమ పశువుల రవాణాకు బ్రేక్

15 ఆవుల రక్ష

**వర్ధన్నపేట/ఏప్రిల్ 06 ప్రభాత వార్త :** వరంగల్ నగరంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను భజరంగ్ దళ్ కార్యకర్తలు చాకచక్యంగా పట్టుకున్నారు. మట్టేవాడ పోలీస్ స్టేషన్ సమీపంలో కోతకు సిద్ధంగా ఉన్న 15 ఆవులను గుర్తించిన కార్యకర్తలు, వాటిని అడ్డుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మట్టేవాడ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఆవులను అక్రమంగా తరలిస్తున్నట్లు భజరంగ్ దళ్ ప్రతినిధులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన కార్యకర్తలు పశువులను తరలిస్తున్న వాహనాలను నిలిపివేసి, ఆవులను రక్షించారు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రక్షించిన 15 ఆవులను సురక్షితంగా వర్ధన్నపేట పట్టణంలోని బృందావనం గోశాలకు తరలించారు. ఈ ఆవులను భద్రంగా చూసుకోవాలని కోరుతూ గోశాల నిర్వాహకులు మల్లెపాక అనిల్ కు పోలీసులు అధికారికంగా అప్పగించారు. గోవుల రక్షణ కోసం భజరంగ్ దళ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. భజరంగ్ దళ్ ప్రతినిధులు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ అక్రమ రవాణా వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సమయానుకూలంగా స్పందించి గోవులను రక్షించిన భజరంగ్ దళ్ కార్యకర్తలను పలువురు అభినందిస్తున్నారు.



# భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను రైతులను సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్ మరియు మెగా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు భూములు అవసరమైన గ్రామాల్లో గ్రామ సభల నిర్వహణకు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న కాలేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూ సేకరణను దశలవారీగా అమలు చేయాలని, ప్రాధాన్యత క్రమంలో సంబంధిత ప్రాంతాల్లో భూములను సేకరించాలని సూచించారు. ప్రాజెక్ట్‌కు అనుబంధంగా ఉన్న కాలువలు మరియు ఇతర అవసరాల కోసం భూములు సేకరించబడుతున్నట్లు ఆయన తెలిపారు. సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి, ఇరిగేషన్, రెవెన్యూ, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో ఐసీడీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం

## -సమయ పాలనలో నిర్లక్ష్యం

నర్సంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త





మాత శిశు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతి రోజు సమయ పాలన పాటిస్తూ అంగన్‌వాడి సెంటర్‌లను తనిఖీ చేస్తూ కార్యాలయానికి రావాల్సిన అధికారులు సెంటర్‌ల విజిట్ పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగు పరుస్తూ పిల్లల మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేస్తూ మరణాల రేటు తగ్గించడం కోసం పిల్లలు, గర్భిణీలకు అదనపు పోషకాహారం అందిస్తూ రోగనిరోదక, ఆరోగ్య పరీక్షలు, రిఫరల్ సేవలు పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం ఆరోగ్య విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చిస్తుండగా ఇట్టి నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాల్సిన అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో 6 మండలాల్లో 14 సెక్టార్లకు గాను 9 మంది సూపర్‌వైజర్లు ఉన్నారు. 345 అంగన్వాడీ సెంటర్లలో సుమారు 2500 మంది పిల్లలతో పాటు, మినీ అంగన్‌వాడి సెంటర్లు సైతం ఉన్నాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సెంటర్లతో పాటు కార్యాలయ సిబ్బంది కూడా పనిచేయాల్సి ఉంటుంది. ఉదయం 10.30 గంటల వరకు కూడా కార్యాలయానికి సిబ్బంది హాజరు కాని పరిస్థితి ఉంది. సోమవారం ప్రభాతవార్త కార్యాలయాన్ని విజిట్ చేయగా ఉదయం 10.30 గంటల వరకు కూడా సీడీపీవో కాని సూపర్‌వైజర్లు కాని కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది సైతం హాజరుకాలేదు. అటేండర్ మాత్రం కార్యాలయాన్ని తెరిచి ఉంది. గర్భిణీ, బాలింతలతో పాటు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఎన్నో సేవలందించాల్సిన సిబ్బంది తమ విధులలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలు మార్లు కార్యాలయానికి వెళ్లినప్పటికి ఒక్క అధికారి కూడా అందుబాటులో లేని పరిస్థితి కనిపిస్తుంది. ఎవరైనా కార్యాలయానికి వచి ప్రాజెక్టు అధికారి, సూపర్‌వైజర్ల కోసం వాకాబు చేయగా సెంటర్ విజిట్‌కు పోయారనే సమాదానం వస్తుంది. అధికారులు స్థానికంగా ఉండకుండా తమ నివాస ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేయడం వల్ల విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఆయా అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నప్పటికి అధికారుల పర్యవేక్షణ మాత్రం అంతంత మాత్రంగానే ఉందని చెప్పవచ్చు. ప్రతి సెంటర్‌లో ప్రతి రోజు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు ఆరు సేవలు అందించాల్సి ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు వారికి ప్రతి నెల బరువు తీయడం, పోషకాహారం అందించడం లాంటి కార్యక్రమాలతో పాటు పిల్లలకు టీకాలు ఇప్పించడం కోసం ఆరోగ్య సిబ్బందితో ప్రతి నెల సెంటర్‌లో రెండు సార్లు పోషణ ఆరోగ్య దినం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం నిర్వహించే రోజు అంగన్‌వాడి టీచర్‌తో పాటు ఆరోగ్య శాఖ నుంచి ఏఎన్‌ఎంలు సెంటర్‌కు వచ్చి సమన్వయంతో తల్లి పిల్లలతో పాటు గర్భిణీలను పిలిపించుకొని సమావేశాలు నిర్వహించి బరువులు తీయడం టీకాలు వేయించి నమోదు చేసుకోవడం లాంటి కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించాల్సి ఉంటుంది. కాని సెంటర్‌లలో ఇలాంటి కార్యక్రమాలు కానరావడం లేదు. తూతూ మంత్రంగా రిజిస్టర్‌లలో పేర్లు నమోదు చేసుకుంటూ టీకాల వివరాలను నమోదు చేస్తున్నారే తప్పా గర్భిణీలకు, పిల్లలకు సరైన సమయంలో అందాల్సిన టీకాలు అందుతున్నాయో లేదో స్పష్టమైన సమాచారం ఉండటం లేదనే విమర్శలు వస్తున్నాయి. వైద్య సిబ్బంది సెంటర్‌లను విజిట్ చేసిన దాఖలాలు కనిపించడం లేదు. అంగన్‌వాడీ టీచర్లే గర్భిణీ స్త్రీల నమోదు వారు ప్రైవేటుగా చేయించుకుంటున్న వైద్య పరీక్షల సమాచారాన్ని తెలుసుకొని రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటున్నారే తప్పా ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది కలిసి కార్యక్రమాలు నిర్వహించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు శాఖలను సమన్వయం చేసి సమగ్రమైన సేవలను అందించడం కోసం ప్రాజెక్టు పరిధిలో సీడీపీవో, డాక్టర్లు ఉంటారు. కాని అధికారుల పర్యవేక్షణ ఉండటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యాలను వంద శాతం సాధించాల్సిన శాఖల అధికారులు విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికైనా సమర్ధవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని మాత శిశు సంరక్షణ జిల్లా ఇంచార్జి అధికారి డా. విజయ్‌కుమార్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. ఈ టీకాలు వేసుకుంటే క్యాన్సర్ వ్యాది దరిచేరదన్నారు. సర్కారు దావఖానలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. ఈ వేసవి కాలంలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. ఎండలో వెళ్లి ఇంటికి రాగానే చల్లటి పానియాలు తాగవద్దన్నారు. సిబ్బంది గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సమయ పాలన తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, రాకేష్, పిహెచ్ఎన్ మనోజ, సిహెచ్‌వో సలోమి, నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సునిత, కోమల, ప్రభావతి, రజిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాజీనగర్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

దుగ్గొండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



వేసవిలో బాటసారులు, పాదాచారులు నీటితో ఇబ్బందులు కలగకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని స్థానిక సర్పంచ్ సుకినె నాగరాజు అన్నారు. శివాజీనగర్ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో జలదానంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. వేసవిలో బాటసారులు ఇబ్బందులు పడకుండా చలివేందాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సారి రామారావు, వార్డు సభ్యులు వాణి రాజేశ్వర్‌రావు, రజిత, తిరుమల రావు, మౌనిక రమేష్, గ్రామ ప్రజలు రామారావు, కృష్ణ, రాజు, యువ రాజు, రణదీప్, మహిళలు రజిత, ధనలక్ష్మి, లత, పద్మ, రత్న, మధురబాయి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పసుపు ఉడుకబెట్టే యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

నెక్కొండ వ్యవసాయమార్కెట్‌లో నెక్కొండ, చెన్నారావుపేటకి అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య వారికి తెలంగాణ ప్రజాప్రభుత్వం ద్వారా 90శాతం సబ్సిడీతో పసుపు ఉడకపెట్టే యంత్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుద్య తిరుమల్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, చల్లా శ్రీపాల్ రెడ్డి, పాపిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, కొత్తపల్లి రత్నం, మహ్మద్ ఖలీల్, డి కొమురయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్, అన్వర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మిషిన్ అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి, డిపిఎం ఫామ్ వరలక్ష్మి,, ఏపిఎంలు రాపాక కిరణ్ కుమార్, తిలక్ కుమార్, రాజీర్, సీసీ మంజుల, సీఈవో విజేందర్, చైర్మన్ సృజన, చెన్నరావుపేట మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటలక్ష్మి, కవిత, నెక్కొండ మండల సమాఖ్య కార్యదర్శి మంజుల, కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నెక్కొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలంలోని అలంఖానిపేట గ్రామంలో ఆదర్శ మెడికల్ జనరల్ స్టోర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, చెన్నారావుపేట అధ్యక్షులు సిద్దేనా రమేష్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, అలంకానిపేట సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రవణ్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,వర్కింగ్ ప్రెసిడెంట్ స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, వివిధ గ్రామల సర్పంచ్‌లు భూక్యా రమేష్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి,చల్లా పాపి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, బాల్నే ప్రశాంత్, ఇదంపాక ప్రకష్, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పశువుల ప్రాణాలకు రక్షణ కవచం టీకా

**-పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్**

**-దామరకుంటలో పశువులకు**

**గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు**

**-సహకరించిన సర్పంచ్, రైతులు**

కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పశుపోషకులను సమన్వయ పరిచి, రైతులు తమ పశువులను త్వరగా మేతకు వదలకుండా టీకాలు వేయించేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని పశువులన్నింటికీ టీకాలు వేయించాలని ఆయన రైతులకు సూచించారు.

**-వ్యాధి లక్షణాలు - నష్టాలు...**

కార్యక్రమంలో భాగంగా పశువైద్యాధికారి



డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి 'పికార్నో' అనే వైరస్ వల్ల సోకుతుందని వివరించారు. మన రాష్ట్రంలో ప్రధానంగా 0,ఏ, ఏఎస్ఐఏ-1 రకాల వైరస్‌ల వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. వ్యాధి సోకిన పశువుల్లో 104ఎఫ్ నుండి 106ఎఫ్ వరకు అధిక జ్వరం ఉండటం, నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు రావడం, నోటి నుండి విపరీతంగా చొంగ కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. దీనివల్ల పాలు ఇచ్చే పశువుల్లో దిగుబడి గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యం కూడా దెబ్బతింటుందని, ముఖ్యంగా సంకరజాతి పశువులపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.

**-నివారణ మార్గాలు...**

వ్యాధి నివారణకు పశువుల పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 4 నెలల వయస్సు పైబడిన దూడలకు మరియు పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) తప్పనిసరిగా టీకాలు వేయించాలని డాక్టర్ రమేష్ సూచించారు. ఒకవేల వ్యాధి సోకితే పశువులను వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ రాయాలని తెలిపారు.

**-యాప్‌లో నమోదు తప్పనిసరి..**

ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, టీకా వేయించుకున్న పశువులకు గుర్తింపు కోసం చెవిపోగు వేయించి, ఆ వివరాలను భారత్ పశుధాన్ ఆప్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరుల త్యాగాలను నేటి తరానికి చాటిచెప్పడమే లక్ష్యం

**-చిత్ర నిర్మాణ కమిటీ..**

**-ఘనంగా 'దొడ్డి కొమురయ్య' సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న 'దొడ్డి కొమురయ్య' సినిమా వాల్ పోస్టర్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా నిర్మాణ కమిటీ ఛైర్మన్ ములకలపల్లి శ్రీలక్ష్మి చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**-ఐలమ్మ విగ్రహానికి నివాళి - పోస్టర్ ఆవిష్కరణ...:** ముందుగా భూపాలపల్లి బస్‌డిపో ఎదురుగా ఉన్న తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి చిత్ర యూనిట్, సహ నిర్మాతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అందరూ సంయుక్తంగా 'దొడ్డి కొమురయ్య' సినిమా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అక్కడ నుండి సంకల్ప్ ప్రైమ్ స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

**-అమరవీరుల చరిత్రలు వెలుగులోకి రావాలి...:** ఈసందర్భంగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ ములుకలపల్లి శ్రీలక్ష్మి చౌదరి మాట్లాడుతూ..తెలంగాణ గడ్డపై పోరాడిన అమరవీరుల చరిత్రలు ఇప్పటికైనా ప్రపంచానికి తెలియాలని ఆకాంక్షించారు. చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ..సబ్బండ వర్గాలను ఏకం చేస్తూ, తెలంగాణ వీరుల త్యాగాలను ముందటి తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్‌లు, సహ నిర్మాతలు గట్టు సమ్మయ్య పటేల్, నరివెద్ది వెంకటనారాయణ పటేల్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, కొలుగూరి సంజీవరావుతో పాటు వీరమనేని రాజేశ్వరరావు, గౌతం శ్రీలత, సత్పడి వశిష్ట, జక్కుల అజయ్ కుమార్, జాగిరి నిరంజన్ గౌడ్, మెండ మల్లికార్జున రావు, జిల్లెల్ల నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆహర భద్రత అందరి బాధ్యత'

**-వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-కాటారం పీహెచ్‌సీలో ఫుడ్ సేఫ్టీ అవగాహన**

కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఆహర భద్రత గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-ఆహర భద్రత అంది బాధ్యత...:** డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. 'ఆహర భద్రత అందరి బాధ్యత అని, మనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం, పౌష్టికాహారం, కల్తీలేని ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఆ ఆహారంలో చిన్ని చిన్న చిల్కాలతో కల్తీ ఉందా లేదో తెలుసుకోవచ్చునని తెలిపారు.

**-ఆహర భద్రతా చిట్కాలు...:** కల్తీలేని, శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వంటశాలలు, పాత్రలు శుభ్రంగా ఉంచాలన్నారు. వాడుకునే నీరు, త్రాగునీరు, తినే ఆహర పాత్రలపై మూతలు పెట్టాలన్నారు. తినే ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. వేడి పదార్థాలను తినాలని, నిల్వలో ఉన్న పదార్థాలను తినకూడదని సూచించారు. స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనికతో పాటు జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యులు, హెల్త్ అసిస్టెంట్‌లు కాపర్తి రాజు, సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ నిర్మల, ఆవా కార్యకర్తలు స్వరూప రాణి, సమ్మక్క, లలిత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో కొత్తగా 'ఎస్‌టీ' నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

**-ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం డిమాండ్**

**-జిల్లా కలెక్టర్‌కు వినతినందించిన**

**నాయక పోడు సేవా సంఘం నాయకులు**

కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వెనుకబడిన గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం నూతనంగా ఎస్‌టీ రిజర్వ్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసి నాయకపోడు సేవా సంఘం అధ్యక్షులు గొట్టం భూమయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు.

**-గిరిజన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం...:** ఈసందర్భంగా గొట్టం భూమయ్య మాట్లాడుతూ..జిల్లాలోని మల్హార్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లో అత్యధికంగా ఆదివాసీ గిరిజన తెగలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా ఈ మండలాలను కలిపి ప్రత్యేకంగా ఎస్‌టీ నియోజకవర్గంగా ప్రకటించాలని కోరారు.

**-అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం...:** దశాబ్దాలుగా ఈప్రాంత గిరిజనులు అభివృద్ధికి దూరంగా ఉన్నారని, ఒక ప్రత్యేక నియోజకవర్గం ఏర్పడితేనే గిరిజన నాయకత్వం బలోపేతమై, ఈప్రాంత సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భౌగోళికంగా జనాబా పరంగా అన్ని అర్హతలు ఉన్న ఈప్రాంతాన్ని ఎస్‌టీ నియోజకవర్గంగా మార్చి గిరిజన సంక్షేమానికి బాటలు వేయాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోషయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గొరిగె కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనేని సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి క్రిష్ణ, సర్పంచ్ గురిసింగ బాపు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ఇటీవలే అన్నారోగ్యంతో మృతిచెందిన**

**కల్లురి సంజీవ్ కుటుంబాన్ని పరామర్శ**

**ప్రమాదంలో ఇటీవలే మృతిచెందిన**

**తిప్పనపల్లి పల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శ**

పలిమెల, ఏప్రిల్ 06, ప్రభాత వార్త :



మండల కేంద్రంలో జరిగిన పాగె రవీందర్ రమ్య వివాహ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, కార్యకర్తలు, నాయకులతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు వారి దాంపత్య జీవితం చల్లగా ఉండాలని కోరారు. మధన్న రాకతో ఆ పెళ్లి ఇంట కొద్దిసేపు జనంతో కిక్కిరిసి పోయింది. అనంతరం సర్వాయి పేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన కల్లురి సంజీవ్ కుటుంబాన్ని, తిప్పన పల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధన్న తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, పలిమెల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలం సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పాగె సడవలి, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు కుమ్మరి పోచమల్లు, కిష్టయ్య, సీనియర్ నాయకులు పాగె కిష్టయ్య, జనగాం ముత్తయ్య, గోమాస ఆదినారాయణ,పాగె మోహన్, రామయ్య, మాజీ జడ్పీటీసీ జనగామ సమ్మయ్య,రామూర్తి,కల్లురి వెంకటి,కుమ్మరి సారయ్య యూత్ నాయకులు పాగె సంతోష్, దుంప నరేష్, అనపర్తి కిష్టస్వామి, మండలం లోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేకరిని పరమశించిన నవాబుపేట నాయకులు

చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న నవాబుపేట సర్పంచ్ పర్లపల్లి రవీందర్ , మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి లు సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకు



న్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ చెక్క ఇంద్ర నరస య్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పర్లపల్లి ఓదెలు తదిత రులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి చెందిన స్థలాన్ని అక్రమంగా కబ్జాచేసి రేకుల షెడ్డు వేశారని గ్రామపాలకవర్గం జనగామ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ నోటీసులను బేఖాతరు చేస్తూ చేపట్టిన ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని, దేవాలయ భూమిని రికవరీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల కరుణాకర్, వార్డు సభ్యులు గంగరబోయిన ఐలయ్య, మాజీ వార్డు సభ్యులు బొమ్మ నరసింహులు, బీఆర్ఎస్ నాయకుడు పెరబోయిన పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరిగొప్పుల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమపథకాలను అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు బండ ప్రసాద్, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, రాం బ్రహ్మాచారి, కొన్నెరాజు, రావుల సతీష్ పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వార్డు సభ్యురాలు ఆత్మహత్య

**ఖానాపురం, మే 6, ప్రభాతవార్త**



ఉరివేసుకొని వార్డు సభ్యురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బుదరావుపేట గ్రామానికి చెందిన గారే అనూష(27) ఇటీవల జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యురాలుగా ఎన్నికైంది. తెలిసిన వివరాలు ప్రకారం ఇంటి పక్కన సభ్యులు ఎంత పిలిచిన డోరు తీయక పోయే సరికి అనుమానంతో కిటికీలోంచి చూడగా ఉరివేసుకున్నట్లు గమనించగా తలుపులు పగల గొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే మృతిచెంది ఉంది. మృతురాలికి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతి పట్ల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏడీఏ కోక్యనాయక్‌కు ఘన సన్మానం

**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**
మండలంలోని గతంలో ఏడీఏగా పనిచేసే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసుకుంటూ ప్రజల మనలను పొందిన ఏడీఏ కోక్యా నాయక్ ఇటీవల కాలంలో ఎదులాపురం మున్సిపాలిటీ ఏడిఏ గా బదిలీపై వెళ్లిన సంగతి పాఠకులకు విదితమే. సోమవారం నాయకన్ గూడెంలో రైతుల ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఏడిఏ వెంకన్న, బానోత్ శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాల్ రావు, జొన్నలగడ్డ రవికుమార్, పాల్గొన్నారు.

## మండెలగూడెంలో చలివేంద్రం ప్రారంభం




**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
వేసవికాలంలో ప్రజలదాహం తీర్చేందుకు రఘునాథపల్లి మండలం మండల గూడెం (ఆటోస్టాండ్) పాలకేంద్రం దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వివిధపనుల కోసం ఇంటి బయటకు వెళ్లే ప్రయాణికులకు, ప్రజలకు, మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్ కారోబార్ శంకర్, వార్డ్ సభ్యులు ముప్పిడి లక్ష్మణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దాడుల సంస్కృతిని కాంగ్రెస్‌పార్టీ మానుకోవాలి

**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి అమానుషమైందని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించని నిరంకుశ వైఖరికి నిదర్శనమే ఈదాడి అన్నారు. తెలంగాణ సమాజంలో జరుగుతున్న ప్రతి సంఘటనను జాగ్రత్తగా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలు సరైన సమయంలో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన దోషులను గుర్తించి చట్టపరంగా శిక్షించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై త్వరలోనే ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీలకు సీమంతాలు



**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని వేపలగడ్డతండా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు సీమంతాలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుగులోత్ మోతీలాల్ నాయక్ హాజరై లబ్ధిదారులకు గుడ్లు, బాలామృతం పౌష్టికాహారం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. వాటి ద్వారా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా శిశువుల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే చిన్నారుల బరువు, ఎత్తును క్రమం తప్పకుండా పరిశీలిస్తూ వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్‌షాపులపై చర్యలకోసం కలెక్టర్‌కు ఫిర్యాదు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
అక్రమ బెల్ట్‌షాపులపై ప్రజావాణి కార్యక్రమంలో రఘునాథపల్లి మండలానికి చెందిన దుబ్బాక హరిష్ గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రఘునాథపల్లి మండలంలోని గ్రామాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి, పుట్టగొడుగుల్లా అక్రమ బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని ఈసందర్భంగా ఆయన ఆరోపించారు. ఈ షాపుల ద్వారా ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, వారి ఆరోగ్యంతోపాటు ప్రాణాలతో కూడా చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై మద్యం వ్యాపారులపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ ఫిర్యాదుపై సంబంధిత అధికారులకు దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**
క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తొగర్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మండల స్థాయిలో నర్సింగోజు సమన్విత ప్రథమ బహుమతి పొందారు. సోమవారం విద్యార్థినిని ప్రశంస పత్రం షీల్డు, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ నెల 6న నర్సంపేటలో భారతీయ బాష దినోత్సవం పురస్కరించుకొని ఆరు మండలాల స్థాయిలో పోటీలు నిర్వహించారు. భారతదేశ ఔన్నత్యంలో బాషల పాత్ర అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సమన్విత ప్రథమ బహుమతి పొందారు. ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, సత్యనారాయణ, శ్రీనివాస్, రజిని, రఘు, మంజుల, స్వప్న, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మచ్చకుమార్‌కు దళిత యువరత్న అవార్డు



**జనగామ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా యశ్వంతాపురం గ్రామానికి చెందిన మచ్చకుమార్‌కు డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కో-చైర్మన్ డి.సుదర్శన్ బాబు కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. కుమార్ మాట్లాడుతూ నేను సామాజిక సేవ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేస్తున్న తనను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందని, నన్ను ప్రోత్సహిస్తున్న కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారు మల్లిగారి రాజు, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సుధాకర్‌రాజు, గారు డాక్టర్ శంకర్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓరుగల్లు పోరుగర్జన సభ విజయవంతం చేయాలి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**
బహుజన ఒరుగల్లు పోరుగర్జన సభను విజయవంతం చేయాలి అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తమ్మడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈనెల 14న వరంగల్‌లో కేడీసీ కాలేజ్ గ్రౌండ్‌లో జరగే బహుజన ఒరుగల్లు పోరుగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు నీర్మాలరత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ బహుజనులపై జరుగుతున్న అన్యాయాలు, దోపిడీ, రాజకీయ మోసాలకు ఇక చెక్ పెట్టే సమయం వచ్చిందని స్పష్టంచేశారు. ఇక మౌనంకాదు పోరాటమే మార్గం అంటూ బహుజన సమాజాన్ని ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతీబస్తీ నుండి వేలాదిగా తరలివచ్చి వరంగల్ నేలపై బహుజన శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సభ బహుజనుల ఆత్మగౌరవానికి నాంది పలికే పోరుగర్జనగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు మండల ప్రధానకార్యదర్శి గొల్ల ఆనంద్, చందు, అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం

ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన జీవనం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఆహారంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద "స్విఫ్ట్లీ జ్బు"ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు »»Eat Right Walk#ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతిరోజు ప్రజలు రోజువారి కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తి పలుకుతూ తాజా కూరగాయలు, వేడి భోజనం, ఇంట్లో వంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. తిను బండారాలు, భోజనశాలలు, అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జి, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి సి హెచ్ జగదీశ్వర్, డీఆర్డిఒ శ్రీనివాస్, డిపిఒ వెంకయ్య, సి. హెచ్.సి వైద్యాధికారి సురేష్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.




**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పాఠశాలలో, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వేణుగోపాలరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయాలపై రాజకీయం వద్దు

బీఆర్ఎస్ నేతలకు గుమ్మడి సోమయ్య హెచ్చరిక

**మంగపేట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):** మేడారం పూజారి సిద్ధబోయిన రమేష్ కుమారుడి ప్రమాదంపై రాజకీయాలు చేయకుండా, బాధిత కుటుంబానికి సహాయం చేయాలని బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి సోమయ్య సూచించారు. పరామర్శ పేరుతో విమర్శలు చేయడం సరికాదని, నిజంగా బాధ ఉంటే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు రాజకీయ లబ్ధి కోసం వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, మంత్రి సీతక్కపై విమర్శలు చేయడం అవసరం లేదన్నారు. బాధిత కుటుంబం కూడా రాజకీయాలు చేయవద్దని కోరుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన బాలుడిపై సానుభూతి చూపకుండా విమర్శలు చేయడం తగదని, బీఆర్ఎస్ నేతలు తమ వద్ద ఉన్న వనరులతో కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. గతంలో జరిగిన ప్రమాదాలపై స్పందించని వారు ఇప్పుడు రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. ఏటూరునాగారం మండల అధ్యక్షుడు ఇరుసవడ్ల వెంకన్నపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన ప్రజల కోసం పనిచేసే నాయకుడని తెలిపారు. పార్టీ మార్పులతో రాజకీయ లాభం కోసం ప్రయత్నించిన వారు విలువల గురించి మాట్లాడడం తగదన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే ఆధారాలతో చేయాలని సూచించారు. ఇకపై వెంకన్నపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు.

## కార్మికోద్యమ నేత బీటీ రణదివే స్ఫూర్తితో లేబర్ కోడ్ లను తిప్పికొట్టాలి

గోవిందరావు పేట: ప్రభాత వార్త

కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ బీటీ రణదివే స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలు ఉధృతం చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక కార్యాలయం లో సీ ఐ టి యు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి టి రణదివే 32 వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ అగ్రజులు కామ్రేడ్ బి.టి రణదివె (బాలచంద్ర త్రయంబక రణదివె) 1904 డిసెంబర్ 19న మహారాష్ట్ర లోని బొంబాయి లో జన్మించిన బి.టి రణదివె బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పాల్గొన్నారు. బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలియజేశారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప సొంత జీవితం పట్ల ఆసక్తి లేని నిస్వార్థ నేత బి.టి.ఆర్. తన తండ్రి అంత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉన్న తీరు కార్మికవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నేడు బిటిఆర్ మన మధ్య లేకపోయినా ఆయన వదిలి వెళ్ళిన ఆశయాలు ఇంకా అలానే ఉన్నాయి. ఆనాడు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులు నేటి పాలకుల విధానాల వల్ల కాలరాయబడుతున్నాయి. ప్రజలపై మరిన్ని భారాలు పెరుగుతున్నాయి. ఒకపక్క కార్పొరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పోగుబడుతుంటే, మరోపక్క ఆకలి, పేదరికం, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు, నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మికోద్యమాన్ని నిర్మించడమే బిటిఆర్‌కి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే రఘుపతి, తుమ్మల వెంకటరెడ్డి, సోమ మల్లారెడ్డి, ఎండి దావూద్, చిట్టిబాబు, జి ఐలయ్య, దామోదర్, ప్రభాకర్, రమ్య, రాజేశ్వరి, గణేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## ములుగు ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ బిక్షపతి

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించి, వారికి అందుతున్న ఆహారం, వైద్య సేవలు, శానిటేషన్ పరిస్థితుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో సమావేశమై సిబ్బంది పనితీరు, వైద్య సేవల మెరుగుదల, అవసరమైన వసతులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి, ప్రభు గౌడ్, విజయ్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తునికాకు కట్టకు 4 రూపాయలు ఇవ్వాలి

2020 నుండి పెండింగ్ తునికాకు బోనస్ అటవీశాఖ చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది...

జిల్లా మంత్రి గారు స్పందించాలి..

సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

బండారు రవికుమార్ డిమాండ్.




**గోవిందరావు పేట: ప్రభాతవార్త.** తునికి ఆకు కూలీలకు ఒక కట్టకు 4 రూపాయలు పెంచి ఇవ్వాలని, 2020 నుండి పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. పసర పార్టీ కార్యాలయంలో సి పి ఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రవి కుమార్ హాజరు అయి మాట్లాడుతూ ,తునికి ఆకు సేకరణ ములుగు జిల్లాలో గిరిజనులు గిరిజనేతరులు అత్యధికంగా చేస్తారని ప్రతి కుటుంబానికి ఒక పంటగా భావిస్తారని పేర్కొన్నారు ప్రభుత్వం 50 ఆకుల కట్టకు మూడు రూపాయల 70 పైసలు మాత్రమే ఇస్తామని ప్రకటించింది పెరుగుతున్న ధరలకు అనుగు డిమాండ్ చేశారు అంతేకాకుండా ఇప్పటికే కాంట్రాక్టర్లు అడవిలో ప్రూన్ని గ్ కార్యక్రమం చేపట్టాలని పెంచాలని ఉల్టా పల్టా కు అదేవిధంగా లోడింగ్ కు గతం కంటే 25 అధికంగా ఇవ్వాలని పేర్కొన్నారు తునికాకు బోనస్ గతంలో 2016 నుండి 2021 వరకు 200 కోట్ల రూపాయలు విడుదల చేస్తే ఆ డబ్బులు తుని కాకు కూలీలకు అందలేదని వెంటనే బోనస్ తునికాకులకు అందించాలని డిమాండ్ చేశారు 2021 నుండి 2025 వరకు తునికాకు బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తునికాకు సమస్యపై గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేసి పోరాట కమిటీలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, ఎండి దావూద్, చిట్టిబాబు, రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు దగ్గి చిరంజీవి, ఆగి రెడ్డి, ప్రవీణ్, రవి, దామోదర్, కృష్ణ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# అధైర్య పడకండి అండగా ఉంటా

### మంత్రి సీతక్క సహకారంతో పేదలకు మేలు.

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



**మంగపేట ఏప్రిల్6, ప్రభాతవార్త.** ఆపన్న సమయంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతామని అధైర్య పడకండి అండగా ఉంటా అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఇప్ప నరసింహారావు కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు మంత్రి సీతక్క సహకారంతో పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. మృతుని సతీమణి ఇప్ప ప్రమీల కు ప్రజా పాలనలో వితంతు పింఛన్ వెంటనే మంజూరు చేస్తామని అదేవిధంగా వికాస్ సంస్థలో పొందిన రుణం పై ఉన్న వడ్డీని పూర్తిగా మాఫీ చేస్తామని అంతే కాకుండా వివేక ఎఫ్పిఓ నుండి వ్యవసాయ సాగు కి అవసరమైన విత్తనాలు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం మృతుడు ఇప్ప నరసింహారావు సతీమణి ఇప్ప ప్రమీలకు తక్షణ సహాయం కింద రూపాయలు 5వేల ఆర్థిక సహాయాన్ని నాసిరెడ్డి సాంబశివరెడ్డి అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ మోయునుద్దీన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూళిపాల బాలకృష్ణ కటుకూరి శేషయ్య నాసిరెడ్డి నాగిరెడ్డి లక్కీ వెంకన్న యలగొండ లక్ష్మయ్య చెట్టిపల్లి రాజు రవి సాంబశివరావు నరసింహారావు చౌదరి మాల మహానాడు నాయకులు రాజమళ్ళ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్థానికంగా ఉండటం లేదని ఆరోపణలు

### స్థానికంగానే ఉంటున్నానన్న సర్పంచ్

### కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోలేదనే గ్రామస్తుల విమర్శలు.

### అనారోగ్య కారణంతోనే గ్రామసభ మధ్యలో వెళ్లినట్లు సర్పంచి వివరణ





**గోవిందరావుపేట,ప్రభాతవార్త:**మండలంలోని కోటగడ్డ గ్రామపంచాయతీ99 రోజవ ప్రణాళికలో భాగంగా గ్రామసభ సభ నుంచి సర్పంచ్ బానోతు లిల్లీ అర్థం తరంగా సభ నుండి వెళ్లిపోవడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా నివసించకపోవడం, ప్రజల సమస్యలను పట్టించుకోక పోవడం వంటి ఆరోపణలు గ్రామ ప్రజల నుండి వెల్లువెత్తు తున్నాయి. ఏప్రిల్ 2న నిర్వహించిన గ్రామసభకు హాజరైన సర్పంచ్ సమావేశం పూర్తికాక ముందే వెళ్లిపోయినట్లు గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు. పూర్తి సమాచారం సేకరణలో భాగంగా సోమవారనాడు, కోటగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామస్తులని సమాచారం ప్రభాత వార్త ప్రతినిధి గ్రామానికి వెళ్లి గ్రామస్తులని సమాచారం సేకరించడం జరిగింది. గ్రామంలో నివాసం లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు. గ్రామ సభలో సమస్యలపై ప్రశ్నించగా స్పందించకుండా గ్రామ సభ నుంచి సర్పంచ్ వేళ్లి పోయారని గ్రామస్తులు అన్నారు. ఆ గ్రామసభ లో ఉన్న వార్డు నెంబర్ ఏనుగు శేఖర్ రెడ్డి వెళ్ళిపోయినా సర్పంచిని గ్రామసభకు రావాలని చరవాణి ద్వారా ఐదుసార్లు సమాచారం పంపించిన సర్పంచ్ రాకపోవడం చాలా బాధాకరమని మరో వార్డ్ నెంబర్ చలిమల నాగేంద్ర అన్నారు. గ్రామంలో మొదటి సభ ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించామని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 99 ప్రణాళిక భాగంగా గ్రామ సర్పంచ్ గ్రామ సభలకు హాజరయ్యారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై మాట్లాడితే కేసులు పెడతామని సర్పంచ్ భర్త బెదిరిస్తున్నాడని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గత రెండు నెలలుగా సర్పంచ్ గ్రామంలో ఉండకుండా బయటి ప్రాంతంలో ఉంటున్నారని ఆరో పిస్తున్నారు. ఈ క్రమంలో నిర్వహించిన గ్రామసభను ఉపసర్పంచ్ నిడుమోలు శ్రీను ఆధ్వర్యంలో, సెక్రటరీ సాజియా అధ్యక్షతన నిర్వ హించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సర్పంచ్ స్థానికంగా ఉండేలా, ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తులు చేస్తున్న ఆరోపణలపై నిజా నిజాలు సేకరణకు ప్రభాతవార్త సర్పంచ్ ను చరవాణిలో వివరణ కోరింది. ఈ క్రమంలో సర్పంచ్ లిల్లీ ప్రభాతవార్త ప్రతినిధులతో మాట్లాడుతూ తాను గత రెండు నెలలుగా గ్రామంలోనే ఉంటున్నానని తెలిపారు. గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్నానని, గ్రామసభ నుంచి ఆరోగ్య సమస్యల కారణంగా మధ్యలో వెళ్లాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కలెక్టర్ ఆదేశాలను పాటిస్తున్నామని చరవాణిలో ప్రభాత వార్తకు తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని నల్లగుంట గ్రామంలో మేరుగు కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్లాల్ హాజరై మాట్లాడుతూ... 1951లో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఢిల్లీలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించడంతో ఈ పార్టీ మూలాలు మొదలయ్యాయని తర్వాత 1977లో, జనసంఘ్ ఇతర పార్టీలతో విలీనమై జనతా పార్టీగా ఏర్పడి కొన్ని కారణాలవల్ల ,చివరకు, 1980 ఏప్రిల్ 6న, అటల్ బిహారీ వాజ్‌పేయ్ నాయకత్వంలో కొత్త భారతీయ జనతా పార్టీ ఏర్పడి ఆయన పార్టీకి దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు . ఇప్పుడు ప్రధాని మోడీ నాయకత్వంలో ప్రజలకు అవసరమయ్యే మోలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రపంచంలోనే మన భారతదేశం అగ్రగామిగా నిలబడేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట బిజెపి సీనియర్ కార్యకర్తలు తంగళ్ళపల్లి శ్రీధర్, కారుపోతుల యాదగిరి, మంతెన రాజయ్య, రూప్ సింగ్ ,బండి సమ్మయ్య, తంగళ్ళపల్లి క్రాంతి , తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లంపల్లి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల అధ్యక్షులు బై కానీ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, భారతీయ జనతా పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో బీజేపీ పాత్ర, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై నాయకులు ప్రసంగించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ కంతి హరీష్ గౌడ్, గొట్టేముక్కల నరేష్ శర్మ, ఎండి గా రాజు, కొండం యుగంధర్ భయ్యా, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



## ఏటూర్‌నాగారం వార్త

# నూతన వధు వరులని ఆశీర్వదించిన కుంజా సూర్య భాయ్.

**మంగపేట ఏప్రిల్6, ప్రభాతవార్త.**



మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రీ పుల్లయ్య వెంకటరమణ దంపతుల మూడవ కుమార్తె కర్రీ మోనిక పవన్ ల వివాహానికి హాజరై నూతన వధు వరులని ఆశీర్వధించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు నియోజకవర్గ యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య భాయ్ ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ (కోఆర్డినేటర్) కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, కోడం రాము, గంగేర్ల రాజారత్నం, కాపుల నాగరాజు, కర్రీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అర్ చెక్కులు అందచేసిన మైల జయరామ్ రెడ్డి.

**మంగపేట ఏప్రిల్6, ప్రభాతవార్త.**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో అనారోగ్యం కారణంగా ధవాఖాన కు వెళ్లిన ప్రజలకు మందుల నిమిత్తం ఖర్చులకోసం ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం అర్ ) క్రింద మొత్తం లబ్దిదారులకి రూపాయలు9 లక్షల 7 వేల 500 చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :::**



:మండల కేంద్రంలో 55 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ వర్షాకాలంలో సైడ్ డ్రైనేజ్ లేక వర్షపు నీరు ఇంట్లోకి వస్తు న్నాయని మంత్రి గారికి తెలియ పరచడంతో వెంటనే స్పందించి మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క కి ఊరి ప్రజలతరుపున సర్పంచ్ ధన్య వాదాలు తెలియజేశారు.వెను వెంటనే సైడ్ కాలువలు పూర్తి చేసి గ్రామానికి ఇంక కావలిసిన సదుపాయాలు కల్పిస్తానని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామప్ప చైర్మన్ ఐలయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కోటి ఉప సర్పంచ్ రాజు గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను,జంగిలి రవి,వార్డ్ మెంబర్ నల్ల కోటి ,బొంతల సుజాత, అన్నబోయిన లావణ్య శ్రవణ్ ,ప్రమోద్ యూత్ నాయకులు జాకీర్ చికుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్ కష్టాలువినియోగదారుల ఆవేదన

( పరకాల ప్రభాతవార్త )

వినియోగదారులకు గ్యాస్ బుకింగ్ సమస్య పెద్ద తలనొప్పిగా మారింది. గతంలో సదరు ఆయిల్ కంపెనీల ఐవీఆర్ఎస్ కు ఫోన్ కాల్ చేయగానే బుకింగ్ నంబర్ వచ్చేది, కానీ ఇప్పుడు కాల్ చేసినా కేవలం 'ప్రాసెసింగ్' మెసేజ్‌లతోనే సరిపెడుతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా గ్యాస్ బుకింగ్ కోసం అధికారిక నంబర్‌కు కాల్ చేసినప్పుడు, వెంటనే బుకింగ్ కన్ఫర్మేషన్ రావాలి. అయితే, ప్రస్తుతం చాలా మంది వినియోగదారులకు 'మీ అభ్యర్థన అందింది, 4 గంటల్లో ప్రాసెస్ చేస్తాం' అనే మెసేజ్‌లు మాత్రమే వస్తున్నాయి. తీరా 4 గంటలు గడిచినా బుకింగ్ నంబర్ రాకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్యపై ఫిర్యాదు చేసేందుకు గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంకు వెళ్తేఅక్కడి సిబ్బంది బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. 'నేరుగా ఇక్కడ బుకింగ్ తీసుకోం.. మీరు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలి' అని వినియోగదారులను వెనక్కి పంపుతున్నారు. దీంతో పట్టణ ప్రజలకు బుకింగ్ సమస్యలతో అల్లాడుతున్నారు. ఇక స్మార్ట్ ఫోన్లు వాడటం తెలియని వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.వాణిజ్య సిలిండర్‌కు ఇబ్బందులే..

**.వాణిజ్య గ్యాస్ సిలిండర్ విషయంలో ఇబ్బందులు కొనసాగుతున్నాయి.**

వాణిజ్య సిలిండర్ సరఫరా నిలిచిపోవడంతో హోటళ్లు, ఇతర చిరు వ్యాపారులు, బజ్జీలు, పానీ పూరీలు అమ్మే వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సర్వీసులకు సంబంధించి వాణిజ్య గ్యాస్ సిలిండర్లను మాత్రం సరఫరా చేస్తున్నామని గ్యాస్ ఏజన్సీలు చెబుతున్నాయి




## గృహ ప్రవేశ లబ్దిదారులకు నూతన వస్త్రాలు

ధర్మసాగర్ ఏప్రిల్ 6 (ప్రభాతవార్త )



:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశాలు చేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో స్పందిస్తున్న గృహ యజమానులు గృహప్రవేశలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం ముప్పారం గ్రామంలో వింజపురి వెంకటేష్ దంపతులు నూతన గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పక్షాన గృహ ప్రవేశ లబ్ధిదారులకు సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ నూతన వస్త్రాలు కానుకగా సమర్పించారు. గ్రామపంచాయతీలో గృహప్రవేశం చేసిన వారికి నూతన వస్త్రాలు కానుకగా సమర్పిస్తున్నామని సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఈ సందర్భంగా తెలిపారు. గ్రామానికి తొలి విడతలో మంజూరైన 40 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తవుతున్నాయని,త్వరలో ఎమ్మెల్యే మరో 60 కి పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్,వార్డు సభ్యులు శ్వేత,కృష్ణవేణి,విజయ్ చందర్,నరేడ్ల రాజేష్,ఎత్తిరాజుల శోభ,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కోతి సాంబరాజు గౌడ్ తో పాటు గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటా సీపీఐ

**ఏప్రిల్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పేద ప్రజల కోస ం పనిచేస్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని బాలసముద్రంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి ్మ , పార్టీ నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, యేశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, కండె నర్సయ్య, బరిగేల కుడిస్వామి, రాజరాపు రత్నం, సలకుల స్వరూప, రాజరాపు శ్రీను, బోడిగే కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్ పర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్క్‌ఫెడ్ సహకారంతో హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలోని వంగపహాడ్, నాగారం గ్రామాలలో పాక్స్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలసి ఘనంగా ప్రారంభించాడు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపాడు. కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నాడు .రైతులకు న్యాయమైన ధరలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పాడు.మధ్యవర్తుల నుంచి రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకే పంటను తీసుకువచ్చి విక్రయించాలని తెలిపాడు. రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలుపుతూ,రైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని, అందుకే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని అన్నాడు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని అనురాధ , తహసిల్దార్ సుజిత్ కుమార్ నాగారం సర్పంచ్ లావణ్య సంతోష్, పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, గొర్రె కిరణ్, తోకల లక్ష్మారెడ్డి, పెసరు శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల మధు, పొలం అనిల్ రెడ్డి, డీలర్ రవీందర్, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షురాలు స్వాతి స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాక్స్ ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

..కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కమలాపూర్, ఉప్పల్, భీంపల్లి, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశం కోసం, సనాతన ధర్మం కోసం మాత్రమే పుట్టిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని, అంత్యోదయ సిద్ధాంతం ద్వారా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందజేయాలని ఆకాంక్షతో నెలకొల్పిన పార్టీ అని తెలిపారు.పార్టీ కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా ధారపోసారని, ఎంతోమంది మావోయిస్టుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికి వారి శరీర భాగాల్లో తూటాలను మోస్తూ బతుకుతున్నారని, వారి త్యాగం ఫలితమే నేడు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, తోట సురేష్, బండి కళాధర్, బుర్ర కరుణాకర్, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, ఇనుగాల రత్నాకర్, జెట్టి సారంగపాణి, భోగి బిక్షపతి, చలికి శ్రీనివాస్, మోటం రమేష్ బాబు, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, జెర్రిపోతుల రాజేందర్, బండి సంపత్, అకినపల్లి రవీందర్ గుర్రం సురేష్ పుస్కూరి రాంబాబు రావుల ఆకాష్, పెసరబోయిన విజయకుమార్, మార్గం చైతన్య, జై. లక్ష్మణ్, నరిగే ఓదెలు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

**ఏప్రిల్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా ప్రతినిధులు 65వ డివిజన్ మహానగర పాలక సంస్థ పరిధిలోని చింతగట్టు గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణమునకు శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఐపీఎస్ వర్ధన్నపేట నియోజకవర్గం, జిల్లా కలెక్టర్ హనుమకొండ కి లేఖ రాస్తూ మహానగర పాలక సంస్థ 65వ డివిజన్ పరిధిలో చింతగట్టు గ్రామంలో స్మశాన వాటికకు 2024 నుండి కూడా స్మశాన వాటికకు భూమి కేటాయించుట గాను లేఖలు రాస్తున్నా ఇంతవరకు గ్రేవ్ యార్డ్ నిర్మాణమునకు స్థలం కేటాయించబడలేదని, కనుక వెంటనే 5000 గ్రామ జనాభా కలిగిన చింతగట్టు గ్రామమునకు స్మశాన వాటికకు స్థలం కేటాయించవలసినదిగా తమ లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి లేఖనందిస్తూ ప్రాధాన్యత దృష్టిలో పెట్టుకొని మహానగర పాలక సంస్థలో విలీన గ్రామాలు 42 లో 13 సంవత్సరాల నిండినను ఎట్టి అభివృద్ధికి నోచుకోనక పోవుటము గ్రామస్తులు దురదృష్టకరంగా భావిస్తున్నారు అని అన్నారు. ప్రధానంగా ఐదు వేల జనాభా కలిగిన గ్రామానికి స్మశాన వాటిక లేకపోవడం ఎస్సారెస్పీ కెనాల్ రోడ్డుపైనే దహన సంస్కారాలు చేసుకునే దీనస్థితిలో ఉన్నందుకు విచారిస్తున్నాము అని అన్నారు. కనుక వెంటనే గ్రేవి యార్డ్ కు పూర్తిస్థాయిలో స్థల సేకరణ చేసి మహానగర పాలక సంస్థ సిద్ధంగా ఉన్న గ్రేవి యార్డ్ నిర్మాణమునకు స్థలం కేటాయించి అప్పగించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు. ఈ ప్రతినిధి వర్గంలో తేరాల యుగంధర్ కార్యదర్శి, కొండపర్తిని రాజేందర్ కోశాధికారి, సంయుక్త కార్యదర్శి మార్కర్ రవీందర్ గౌడ్, చిగురాళ్ల సత్యనారాయణ, గుంటి సీతారాములు, శీలం వెంకటేశ్వర్లు, శివనాధుని రమేష్ లు పాల్గొని ఎమ్మెల్యే కి కలెక్టర్ కి లేఖను అందజేసిన వారిలో ఉన్నారు

# ఆధునిక వ్యవసాయం రైతులకు ఎంతో మేలు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## మన అగ్రిటెక్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**వరంగల్ సిటి ఏప్రిల్6 ప్రభాతవార్త**



ఆధునిక వ్యవసాయం రైతులకు ఎంతో మేలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్ సంస్థ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రైతులకు సేవలందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ అందుబాటు లో ఉండడం ఎంతో మేలని కొనియాడారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ ఆధునిక వ్యవసాయ పరికరాల ఎక్స్పో బాగుందన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన చాలా బాగుందని, రైతులకు కావాల్సిన అన్ని రకాల వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచారని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఆధునిక వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారిస్తే రైతులకు ఎంతో మేలని, దానితో పాటు కూలీల కొరత తగ్గించుకోవడం అనేది వ్యవసాయం లో మరింత లాభాదాయకమైన విషయం అన్నారు. 13 14 15 రోజున జరిగే మెగా మేళా ను రైతులు వినియోగించు కోవాలని సూచించారు. అనంతరం మొదటి సారి మన అగ్రిటెక్ కు వచ్చిన ఎమ్మెల్యే ను మన అగ్రిటెక్ సంస్థ అధినేత పాషికంటి రమేష్ సిబ్బంది తో కలిసి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, ముఖ్యులు, మన అగ్రిటెక్ సిబ్బంది పాల్గొన్నారు.





## పల్లెల్లో రెపరెపలాడిన భాజపా జెండా

**వర్ధన్నపేట/ఏప్రిల్ 06 ప్రభాత వార్త**



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వర్ధన్నపేట మండలంలోని పల్లె పల్లెనా అత్యంత ఘనంగా జరిగాయి. మండలంలోని ఇల్లంద, కడారిగూడెం, కట్ర్యాల గ్రామాల్లో పార్టీ శ్రేణులు కమలం పువ్వు జండాలను ఆవిష్కరించి, సంబరాలు జరుపుకున్నారు.

**ఇల్లందలో సుపరిపాలన నినాదం**

ఇల్లంద గ్రామ శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ సట్ల అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ నాయకత్వంలో బీజేపీ సుపరిపాలన అందిస్తోందని, రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్య, అడుప రాజు, వేల్పుల కార్తీక్, పెందోట పవన్, మల్లెపాక రాకేష్, సీనియర్ నాయకులు మంచే వెంకటేశం, దూడయ్య, సట్ల భిక్షపతి, మూల రాము, దుర్గయ్య, పోశాల సురేష్, కొట్టురి రవి, ఎలిశాల రాకేష్, సమ్మెట విజయ్, గడ్డల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**కడారిగూడెం, కట్ర్యాలలో డబుల్ ఇంజన్ సర్కార్ పిలుపు**

కడారిగూడెం, కట్ర్యాల గ్రామాల్లో జరిగిన వేడుకల్లో శక్తి కేంద్రం ఇన్‌ఛార్జ్ కుమార్ రాజా, నాయకులు పింగిలి రాజేందర్ రెడ్డి, చిక్కొండ రాజు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గత 12 ఏళ్లుగా సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్యం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ స్థాపనే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, కుందూరు మల్లారెడ్డి, చెంగల చిరంజీవి, సుల్తాన్ రాజు, వంగాల రాజేందర్ రెడ్డి, ఇటికాల ప్రశాంత్, వడ్డే దేవేందర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన గణనను సమన్వయంతో విజయవంతం చేయాలి

### ఎంపీడీవో కృష్ణవేణి

**గీసుగొండ ప్రభాతవార్త**



దేశాభివృద్ధిలో జనాభా గణన అత్యంత కీలకమైన ప్రక్రియ అని, దీనిని విజయవంతం చేసేందుకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని గీసుకొండ ఎంపీడీఓ వెన్న కృష్ణవేణి అన్నారు. సోమవారం గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. జనాభా గణన ఆవశ్యకతపై ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి పదేళ్లకోసారి నిర్వహించే ఈ సర్వే కేవలం వ్యక్తుల లెక్కింపు మాత్రమే కాదని, రాబోయే పదేళ్ల అభివృద్ధికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణ పథకాలు వంటి వాటికి అర్హులను గుర్తించడంలో ఈ డాటా ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదిక పైనే పాఠశాలల ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, తాగునీటి వసతి, రహదారుల విస్తరణకు నిధులు మంజూరు అవుతాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా జనాభా సంఖ్యపైనే ఆధారపడి ఉంటుందని ఆమె గుర్తు చేశారు. మే 11వ తేదీ నుండి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో డిమాండ్ రిజిస్టర్ ప్రకారం గ్రామాలను వివిధ బ్లాకులుగా విభజించి, ప్రతి ఇంటిని కవర్ చేసేలా ప్లాన్ చేయాలని ఎంపీఓ పాక శ్రీనివాసులు సూచించారు. జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి వార్డుల వారిగా మ్యాపులను రూపొందించాలనిఆదేశించారు. సర్వేకు వచ్చే సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం ఇచ్చేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఉదయశ్రీ, మండలములోని జిపివో లు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసి అండగా నిలిచిన బీజేపీ నాయకులు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 06 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మల్లెపాక దుర్గయ్య కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించి మానవత్వాన్ని చాటుకున్నారు. దుర్గయ్య మరణవార్త తెలుసుకున్న బీజేపీ నాయకుడు అడుప రాజు, తన బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని సందర్శించారు. మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం, ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, ముమ్మందు కూడా ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి రాయపురం కుమారస్వామి, శక్తి కేంద్రం ఇన్చార్జ్ సట్ల అనిల్ గౌడ్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు పెందోట పవన్ (మహంత్), మల్లెపాక దూడయ్య, సట్ల భిక్షపతి, కన్నెబొయిన దుర్గయ్య, బూత్ అధ్యక్షులు వేల్పుల కార్తీక్, మల్లెపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**వరంగల్ సిటీ ఎప్రిల్ 6 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం 36 వ డివిజన్, చింతల్ పోచమ్మ గుడి ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ప్రముకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు కైరాంకొండ నారాయణ స్వామి బీజేపీ తరఫున మూడు సార్లు కౌన్సిలర్‌గా సేవలందించిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆయన బీజేపీలో సేవలందించిన కాలంలో సుమారు ఇరవై సంవత్సరాల క్రితం పార్టీకి సేవ చేసిన సీనియర్ కార్యకర్తలు నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలకు వేసవి కాలం దృష్ట్యా చల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్‌లో పార్టీని బలపరచడంలో కృషి చేస్తున్న కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనపాటి ఎల్లయ్య, కొప్పుల శ్రీనివాస్, బంక రాజకుమార్, శాకమూరి నవీన్, అకరపు శేఖర్, తాటికొండ వెంకటేశ్వర్లు, మనపాటి నవీన్, మేడిశెట్టి శివకుమార్, బోయిన భాను, ఎండీ ఫెరోజ్, అన్వర్, చామంతుల కృష్ణ, పెసారు వెంకన్న, పైడి, రాజేందర్, గరే యాకన్న, అనుమానుల బిక్షపతి, కుసుమ రమేష్, కనుకుంట్ల రాజేందర్, వనం మహేష్, వనం కుమారస్వామి, యాదగిరి, కాగితాల వినయ్, పంజాపోయెనా దేవేందర్, అజమేరా వీరన్న, జహూర్, రాములు, గుండేటి వీరాస్వామి, రాగూపతి, రమేష్, కృష్ణ డివిజన్ ప్రజలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# పది - ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో ఓపెన్‌స్కూల్ పది, ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఓపెన్‌స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20నుంచి 27వరకు జరిగే ఓపెన్‌స్కూల్ పదిపరీక్షలకు4 పరీక్షా కేంద్రాల్లో 833మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 9పరీక్షా కేంద్రాల్లో 2041మందితో కలిపి మొత్తం 13పరీక్ష కేంద్రాల్లో 2874మంది విద్యార్థులు




పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30గంటల నుంచి 5:30గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు -13, డిపార్ట్మెంటల్ అధికారులు-13 మందిని నియమించామన్నారు. ప్రతీపరీక్ష కేంద్రంలో ఏఎన్ఎంలు ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేయాలని, రెండు రూట్లలో ఇద్దరు రూట్ అధికారులను కేటాయించాలని వెల్లడించారు. ప్రతీపరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్‌లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్షరాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా పరీక్షల ప్రశ్నపత్రాలను, జవాబు పత్రాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఆర్టీసీ డీఎం స్వాతి, ఏసీజీఈ రవికుమార్, ఏపీఓ శ్రీధర్, విద్యుత్, పోస్టల్‌శాఖ, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో జోగుతున్న యువత- కన్నవారికి కడుపుకోత

**- గ్రామాల్లో బెల్టుషాపుల జోరు.. కుటుంబాల్లో కలహాలు!**
**- మద్యానికి బానిసై నిత్యం ఇంట్లో గొడవలు**
**- నిద్రమత్తులో అధికారులు**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

నేటి యువతే దేశానికి వెన్నెముఖ అన్న నానుడి బెల్టు షాపుల మద్యం మహమ్మారికి బానిసై కన్నవారికి కడుపు కోతను మిగులుస్తుందా అని ఆవేదన వ్యక్తంచేశారు. పచ్చని పొలాలతో వెలుగొందాల్సిన పల్లెలు బెల్టుషాపుల మద్యం మహమ్మారి పుణ్యమాఅని యువత మత్తులో జోగుతుంది. ప్రశాంతంగా ఉండాల్సిన పల్లెలు తరుచు గొడవలతో ప్రశాంతత చెదిరిపోతుంది. పచ్చగా ఉండాల్సిన సంసారాలు కుప్పకూలిపోతున్నాయి. పదుల వయస్సు కలిగిన యువకులు మద్యంకు బానిసలై తమ భావి జీవితానికి వారే ముళ్లబాటలను వేసుకుంటున్నారు. గ్రామాల్లో నిత్యావసర సరుకులు దొరికే కిరాణషాపులు సరిగాలేని పల్లెల్లో సైతం మద్యం బెల్టు షాపుకేంద్రాలు విరాజిల్లుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.



గ్రామాల్లో జాతరలు నిర్వహిస్తే మద్యంతో పాటు గుడుంబా అమ్మేందుకు కూడా బెల్టుషాపులు వేలం పాటలు నిర్వహిస్తున్నారంటే అమ్మకాలు ఎంత జోరుగా, బహిరంగంగా జరుగుతున్నాయో తెలుస్తుంది. బెల్టుషాపుల యాజమాన్యాలతో అధికారులు కుమ్మకై గ్రామల్లో బెల్టు షాపులలో మద్యం భారీఎత్తున అమ్మకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసారా చేసుకుంటున్న వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికే అనేక పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు నిబంధనల మేరకు మద్యాన్ని అమ్మావద్దని ఉద్యమాలు నిర్వహించినా వ్యాపారస్తుల్లో కనీసం ఇంతకూడా చలనం రాకపోవడం సరికాదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. బాధ్యతాయుతమైన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సామాన్యజనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో 320వరకు మద్యం అమ్మకం కేంద్రాలున్నాయి. ద్విచక్రవాహనాలపై వివిధ ప్రాంతాల నుంచి తరలించి మండలంలోని విక్రయకేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. చిన్నతనంలోనే మద్యంబానిసలవుతున్నారు. 40సంవత్సరాల వయసు కలిగిన వారే అధికంగా ఉన్నట్లు తెలియవస్తుంది.

**- కుటుంబాల్లో కలహాలు రేపుతున్న వైనం..:**

మద్యంకు బానిసలైన వారు నిత్యం ఇంట్లో గొడవలు చేస్తుండడంతో వారి సంసారాల్లో కలహాలు రేగుతున్నాయి. పెళ్లి జరిగి సంవత్సరం కూడా దాటక ముందే మద్యం మహమ్మారి పుణ్యమా అని విడాకుల వరకు దారి తీస్తున్నాయి. అంతే కాకుండా యుక్తవయస్సుల్లోనే మద్యంకు బానిసలై మరణిస్తుంటే వారి భార్యలు వైధవ్యాలు పొందుతూ కుటుంబాలను వీదిపాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మండలంలో దాదాపు చాలా మంది మృత్యువాత పడ్డారు. మరికొంత మందికి అనారోగ్యం పాలై చావుకు దగ్గరలో ఉన్నారు.

## నేరాల నియంత్రణకోసం సీసీకెమెరాల ఏర్పాటు

**కొడకండ్ల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



ఎప్పటికప్పుడు గ్రామశాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ పోలీస్‌ల సహకారంతో నేర రహిత గ్రామంగా కొడకండ్లను తీర్చిదిద్దడంకోసం కృషి చేస్తున్నామని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. కొడకండ్ల మండలకేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటుపనులను స్థానిక ఎస్ఐ రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సమాజ స్థాపనకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఏఎస్ఐ రమేష్, ఉపసర్పంచ్ ఎండీ షన్న, వార్డుసభ్యులు నవీన్, అందె అరుణ్, వెంకన్న, ప్రేమలత ధర్మేందర్, అండాలు వెంకన్న, పద్మ సాయి, దుర్గాసాయి, టెక్నిషియన్స్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన భూమిపూజ



**నర్మెట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

మండలంలోని వెల్దండ గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు భూమిపూజతో పాటు, దుర్గమ్మ పండుగ లగ్న పత్రికను సోమవారం పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మృత్యుంజయ, ప్రణయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మే నెల 4,5,6వ తేదీల్లో దుర్గమ్మ పండుగ తేదీలుగా నిర్ణయించారు. కార్యక్రమంలో సర్పంచ్, కంతి ఆంజనేయులు, ఆలయ కమిటీ చైర్మెన్ వంగ భూపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ బుస్సీలతా కరుణాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు చెవుల ఓజలు, మార్క మహేష్, గూటం చంద్రయ్య, గూటం విష్ణు, పిట్టల కృష్ణమూర్తి, వివిధ పార్టీల అధ్యక్షులు, గ్రామపెద్దలు కులసంఘాలు, పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఆరోగ్యకర జీవనానికి "ఈట్ రైట్-వాక్" ర్యాలీ



**జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహారభద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా ఈట్ రైట్-వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి హైదరాబాదు రోడ్డులోని లైఫ్‌కేర్ ఆసుపత్రి వరకు ఈట్ రైట్-వాక్ ర్యాలీని చేపట్టారు. ఈసందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించడం అత్యవసరమని, శారీరక ఆరోగ్యంకోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని ఈట్ రైట్ - లివ్ హెల్తీ" వంటి నినాదాలతో ప్రజలకు చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, ఆహార భద్రత అధికారి సుధీర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డా. అశోక్‌కుమార్, డా. కమల్‌హాసన్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది, హోటల్ యజమానులు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి





**జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

ప్రజావాణిలో సమస్యల గురించి బాధితులు సమర్పించిన దరఖాస్తులపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్‌కు మార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 286ఆర్జీలను కలెక్టర్ స్వీకరించా రు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, చ్చిన దరఖాస్తులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోం, ఆర్డీఓ వెంకన్న, డీఆర్‌డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మగుడికి విరాళం అందచేత

**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



శ్రీ పోచమ్మ తల్లి గుడినిర్మాణం కోసం తమ్మడపల్లి గ్రామ 5వ వార్డు మెంబర్ విజయలక్ష్మి -సిద్ధిరాజేశ్వర్ రూ.10,016 విరాళం అందించారు. ఈసందర్భంగా గ్రామస్తులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేజాడి సిద్ధులు, ఉపసర్పంచ్ గోలకొండ నాగరాజు, బేజాడి నాగరాజు, చిట్టి ఏజెంటు కొమ్ము నవీన్, కుల పెద్దలు జేరిపోతులనర్సయ్య, పిడుగు యాదగిరి, మోత్కూరి మహేష్

# ప్రజల మన్ననలను పొందిన పార్టీ బిజెపి

### -గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

సిద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీల రాజకీయాలు నెరుపుతూ ప్రజల మన్ననలు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 46 సంవత్సరాల క్రితం 1980 ఏప్రిల్ 6 న దేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అంత్యోదయ సిద్ధాంత ప్రాతి పదికన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అవినీతి రహిత పారదర్శకత పాలనతో దేశాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నాడు దివంగత



ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ సుపరి పాలనకు బాటలు వేస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర గామిగా నిలబెట్టేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రాబోవు రోజుల్లో యువత మహిళలలు, రైతులు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం సాధిస్తుందని, నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగిరేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, దుగ్యాల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ కందగట్ల నాగరాజు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్ర చారి, పులిపాక అశోక్, శోభన్, చిల్వేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, ఆముదాల రమేష్, సామల సాయి, నూనె రంజిత్, కట్ల మహేందర్, నరసయ్య, అల్లం నిఖిల్, వేల్పుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిన బిజెపి

నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు తడుక అశోక్ గౌడ్ అన్నారు. నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో ప్రారంభమైన ఈ



పార్టీ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ క్రమంగా తన బలాన్ని పెంచుకుందని, అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తన సత్తాను చాటుకున్న బీజేపీ, అనంతరం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధిస్తూ పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందన్నారు. సబ్కా సాథ్ – సబ్కా వికాస్ – సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా ముందుకు సాగుతోంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, బత్తిని కుమారస్వామి, మండల కార్యదర్శి ఓదెల అశోక్, కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు , యువమోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ, సుధాగాని ప్రమోద్, పార్టీ బూత్ అధ్యక్షులు ధర్మారం క్రాంతి కుమార్, కొనకటి సుధాకర్, భూమా నరేష్, బల్ల రాజు, ఈర్ల రవి, గుండబోయిన నవీన్, అనుముల బుచ్చిరెడ్డి, చెంచు కుమారస్వామి, ఆడెపు సతీష్, మండల నాయకులు ములుక రాజేష్, రాపర్తి అనిల్, బేతి నాగేష్, జన్ను మధు, ఆడెపు శంకరయ్య, శ్రీను, సందీప్ పాల్గొన్నారు.

# రైతుల కోసం ముందుకొచ్చిన ఎమ్మెల్యే

### -నెక్కొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం
### -మొక్కజొన్న రైతులకు బాసటగా ప్రభుత్వం ఎమ్మెల్యే
### -వార్త కథనానికి స్పందన

నెక్కొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

నెక్కొండ వ్యవసాయ కార్యాలయ కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి అనే శీర్షికతో వచ్చిన వార్త కథనా నికి స్పందిస్తూ ఎమ్మెల్యే ఈ చర్యలు చేపట్ట డం విశేషం. ఎమ్మెల్యే మాట్లాడుతూ ౖతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే లక్ష్యం అని స్పష్టం చ. రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర అందిస్తున్నామని వెల్లడించారు. ఇటీవల మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితుల్లో, ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభం వారికి ఊరటనిస్తుందని తెలిపారు.






రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం ద్వారా రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు, మధ్యవర్తుల దోపిడీ నుండి రక్షణ లభిస్తుందని చెప్పారు. వర్షాల కారణంగా పంట నష్టపోయే ప్రమాదం ఉన్న సమయంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు పెద్ద ఉపశమనంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఓ నీరజ, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, చెన్నారావుపేట అధ్యక్షులు సిద్దేనా రమేష్, నెక్కొండ సర్పంచ్ హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, ఓబీసీ జిల్లా నాయకులు రాచకొండ రఘు, ఉప సర్పంచ్ శ్రావణి, ప్రశాంత్, సర్పంచ్ లు భూక్యా రమేష్, బాధవత్ సూర్య, బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం, బొమ్మెరాబోయిన రమేష్, మహ్మద్ ఖలీల్, దుడిమెట్ల కొమురయ్య, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బండారుపల్లి శ్రీనివాస్ రావు, దుడిమెట్ల రాజు, చల్లా శ్రీపాల్ రెడ్డి, రగోత్తం రెడ్డి చల్లా పాపి రెడ్డి, కొనిజెటి బిక్షపతి, లక్ష్మణ్, రావుల తిరుపతి రెడ్డి, షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, మెట్టు నర్సింహా రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, వార్డ్ సభ్యులు చల్లా విష్ణు, మహ్మద్ అమీర్, డి విజేందర్, కక్కెర్ల విజయ, యాట వినీత్, చల్లా కిషన్ రెడ్డి, కక్కెర్ల నాగయ్య, గడ్డం ఆనందం తాళ్లపెల్లి చెన్నకేశవులు బాల్నే ప్రశాంత్ రావుల రాజు సుంకరిబోయిన రాజశేఖర్, అధికారులు , పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మీ సేవా చార్జీలు తగ్గించాలని సీఎంకు లేఖ

నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



మీ సేవా చార్జీలు తగ్గించాలని సీఎంకు తెలంగాణ దళిత విద్యావంతుల వేధిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పోస్టు ఆఫీసు ద్వారా లేకను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండల రెవెన్యూ తాసిల్దార్‌ల కార్యాలయం నుండి పొందే అటువంటి కులం ఆదాయం నివాసం ఫ్యామిలీ మెంబర్ డెత్ సర్టిఫికెట్ బర్త్ సర్టిఫికెట్స్ మొదలు వాటికి మీసేవ ద్వారా చార్జీలను రూపాయలు 45 రూపాయల నుండి 80 రూపాయల వరకు పెంచడం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం మీసేవ చార్జీలను పెంచడం వల్ల సామాన్య మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులకు తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇట్టి విషయాన్ని పరిశీలించి మీసేవ పెంచినటువంటి చార్జీలను వెంటనే తగ్గించి సామాన్యులకు మధ్యతరగతి కుటుంబాలకు విద్యార్థిని విద్యార్థులకు లబ్ధి చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకొని సమాజ హితం కోసం పాటుపడాలని సీఎంని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముచింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్, ఎస్ పి ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు టవల్స్ అందజేసిన డిపో మేనేజర్



నర్సంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు సేఫ్టీ వార్డెన్ బండి బాబు సహకారంతో డిపో డ్రైవర్లకు టవల్స్‌ను డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అందించారు. వేసవి కాలంలో వడ దెబ్బ తగలకుండా టవల్స్ వాడటం వల్ల కొంత ఉపశమనం ఉంటుంది అని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

నెక్కొండ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని చిన్న కొర్పోల్ నాజీ తండాకు చెందిన బోడ వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ వెంకన్న మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని పేర్కొ న్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, చెరువు ముందు తండా మాజీ సర్పంచ్ బాలు, మాజీ ఎంపీటీసీ వాగ్య నాయక్, మాతంగి రాజు, అక్కినపెల్లి నవీన్ పాల్గొన్నారు.

## చరవాణిని బాధితునికి అప్పగించిన ఎస్ఐ

దుగ్గొండి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్‌లో చిన్న గురిజాల గ్రామానికి చెందిన చంద మురళీమోహన్ అనే వ్యక్తి గత మార్చిలో ద్విచక్ర వాహనంపై వరంగల్ నుండి తన గ్రామానికి సాయంత్రం వెళుతున్న క్రమంలో దుగ్గొండి మండలం అడవిరంగాపురం గ్రామంలో చరవాణి తన జేబులోనుండి క్రింద పడిపోయిందన్నారు. మరుసటి రోజు దుగ్గొండి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. ఏప్రిల్ 6న మీ చరవాణి దొరికిందని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి బాధితునికి సోమవారం స్థానిక పోలీస్టేషన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. బాధితుడు సంతోషం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో పోలీసులు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల రైతు వేదికకు విముక్తి !

**వార్త ఎఫెక్ట్**

**తక్షణమే స్పందించిన అధికారులు**

**సిమెంట్ బస్తాలు,**

**సామాగ్రి తొలగింపు**



**పలిమెల, ఏప్రిల్ 06, ప్రభాత వార్త:**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్మించిన ఖరైతు వేదికఖ ప్రైవేటు వ్యక్తుల అడ్డాగా మారిందంటూ ఖవార్తఖ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. ఖరైతు వేదిక.. ప్రైవేటు గోదామా..?ఖ అనే శీర్షికతో వెలువడిన వార్త స్థానిక యంత్రాంగంలో కదలిక తెచ్చింది. రంగంలోకి దిగిన వ్యవసాయ శాఖ.....వార్త ప్రచురితమైన వెంటనే స్పందించిన మండల వ్యవసాయ అధికారి సంపత్, స్పందించి భవనంలో నిల్వ ఉంచిన సిమెంట్ బస్తాలు, ఇనుప రాడ్లు మరియు ఇతర నిర్మాణ సామాగ్రిని తక్షణమే అక్కడి నుండి తరలించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అధికారుల ఆదేశాలతో కాంట్రాక్టర్ సదరు సామాగ్రిని పూర్తిగా తొలగించి, రైతు వేదికను మళ్ళీ రైతులకు అందుబాటులోకి తెచ్చారు. "వార్త పత్రికలో వచ్చిన కథనంపై తక్షణమే చర్యలు తీసుకున్నాం. రైతు వేదికలో ఉన్న ప్రైవేటు సామాగ్రిని కాంట్రాక్టర్ చేత తొలగింపజేశాం. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం. రైతు వేదిక కేవలం రైతుల సమావేశాలకు, వ్యవసాయ చర్చలకు మాత్రమే వినియోగపడేలా చూస్తాం." మరియు అస్తవ్యస్తంగా పూర్తి కాకుండా ఉన్న రైతు వేదిక మరమ్మత్తులకోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించాము. రైతు వేదిక పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాము. !! సంపత్, మండల వ్యవసాయ అధికారి, పలిమెల.

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.....**

లక్షల నిధులు వెచ్చించి కట్టిన భవనం ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా, తిరిగి తమకు అందుబాటులోకి రావడంపై పలిమెల మండల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఖవార్తఖ పత్రికకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రైతు వేదికను ఇకనైనా సక్రమంగా నిర్వహించి, సాగు సలహాలకు వేదికగా మార్చాలని కోరుతున్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తహసిల్దార్ ను కలిసిన నవాబుపేట సర్పంచ్ రవీందర్

**చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



నూతనంగా చిట్యాల తహసీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వసంతరావును నవాబుపేట సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వసంతరావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్, మాజీ ఎంపిటిసి చెక్క ఇంద్ర నరసయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పర్లపల్లి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల తహసిల్దారుల వసంతరావు పదవీ బాధ్యతలు స్వీకరణ

**చిట్యాల ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



చిట్యాల తహసిల్దార్ గా వసంతరావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ మహా ముత్తారం బదిలీ అయ్యారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పనిచేసిన వసంతరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన చిట్యాల తహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. అలాగే డిప్యూటీ తాసిల్దారుగా మనీ పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు కేంద్రంలో మూడు పర్యాయాలు అధికారం చేపట్టిన బిజెపి దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వాలు అగ్రస్థానంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజా పాలన, సంక్షేమ, అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు గజనాల రవీందర్, నాయకులు ఓదేలు, శ్రీహరి, సాదా సదానందం, గుర్రపు రవి, నాయిని శ్రీనివాస్, చింతల రాజేందర్, ప్రభాకర్, వల్లాల ప్రవీణ్ పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్

**చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలిని మండలంలోని బావు సింగ్ పల్లి మాజీ సర్పంచ్ దామర బోయిన నారాయణరావు సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చికిత్స అనంతరం ఇంటి వద్ద ఉన్నారు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ దామర బోయిన నారాయణరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని బ్రహ్మరశించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయన వెంట ప్రెస్ క్లబ్ నాయకులు ఆకుల హరీష్, గుర్రపు చందు ఉన్నారు.

## గణపురం నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వర్ రావు

**గణపురం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



గణపురం మండల నూతన తహశీల్దార్ గా సోమవారం అడ్లూరి రాజేశ్వరరావు పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన మధురకవి సత్యనారాయణ స్వామి ఇటీవల బదిలీలలో భాగంగా మహదేవపూర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో అడ్లూరి లక్ష ్మణరావు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ లు దేవేందర్, రహమాత్ పాషా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాక్టర్ యూనియన్ నాయకులు

**గణపురం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్నేహ టాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గణపురం ఎస్ఐ బొరగల అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, ట్రాక్టర్ అసోసియేషన్ప్రధాన కార్యదర్శి పొట్లూరి సురేష్, కమిటీ గౌరవ సభ్యులుకసిరెడ్డి వెంకటరమణారెడ్డి, చింతనిప్పుల మధు, కాంగ్రెస్ పార్టీ అధికాప్రతినిధి, మామ్నిడ్ల మల్లికార్జున్ గౌడ్ లు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**ఐదుగురి వ్యక్తుల అరెస్ట్**

**3 300 ల నగదు స్వాధీనం**

**చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారులో జరుగుతున్న పేకాట స్థావరాలపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు . పేకాట ఆడుతున్న తొంగరి మోతిలాల్, కుమ్మరి రాము, ఆరేల్లి సతీష్, కంచర్ల నాగరాజు, మధు లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 3300 వేల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. నిషేధిత, అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై సతీష్ హెచ్చరించారు దాడుల్లో కానిస్టేబుల్స్ లాల్ సింగ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడికి అరుదైన గౌరవం

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణకు ఘన సన్మానం**

**కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన పోత రామకృష్ణను ఆయన చిన్ననాటి స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్నిహిత మిత్రులు జవ్వాజి తిరుపతి, నూక సత్యనారాయణ, కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు నేడు బాధ్యతాయుతమైన పదవిని చేపట్టడం తమకందరికీ గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. రామకృష్ణ తన పదవి ద్వారా రైతులకు, ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షి ంచారు. పదవి వచ్చిన సంతోషంలో చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తనపై చూపిస్తున్న ఈ ప్రేమకు, నమ్మకానికి పోత రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. స్నేహితుల ప్రోత్సాహం తనకెప్పుడూ వెన్నంటే ఉంటుందని, అందరి సహకారంతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్ లతో కలసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కురవి మండలం కంచెర్ల గ్రామానికి చెందిన బి.కవిత తన భర్త అనారోగ్యం కారణంగా చనిపోయాడని ఆర్థికంగా ఇబ్బంది ఉందని వితంతు పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు. గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు తమ గ్రామంలో 90శాతం మంది రైతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తమ గ్రామ క్లస్టర్‌లో రైతులు 70శాతానికి పైగా మొక్కజొన్న పంట పండించారని తాము ఉన్న ప్రాంతానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం చాలా దూరంగా ఉందని మా గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని కోరారు. చిన్నముప్పారం గ్రామానికి చెందిన గుర్రం శివకృష్ణ తాను నిరుపేద వికలాంగుడినని పదేండ్లుగా రేషన్ డీలర్ ఇంచార్జ్ కొనసాగుతున్నారని అందువలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తనకు రేషన్ డీలర్ ఇంచార్జ్ ఇప్పించి నా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ రోజు ప్రజావాణిలో 195 ధరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డిఓ మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డియంహెచ్‌వో రవిరాథోడ్, దేశిరాం, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, యాదగిరి, జ్యోతి, రాజేశ్వర్, సబిత, విజయ, బీమ్లా, విజేందర్ రెడ్డి, ధర్మేందర్, రజిత, పవన్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్, తొర్రూరు

## ఉపాధి కూలీల ఆవేదన.. అబ్బాయిపాలెంలో ఆకస్మిక తనిఖీ

**మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని సోమవారం అధికారులు ఆకస్మికంగా తనిఖి చేశారు. డిఆర్‌డిఓ పిడి మధుసూదన్‌రాజ్ నేతృత్వంలో జిల్లాస్థాయి అధికారుల బృందం గ్రామంలో కొనసాగుతున్న పనులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఎస్‌పిఎం సుందర్‌రాజ్, ఎస్‌పిఓ రఘువీర్ పనుల ప్రదేశంలో కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఎన్‌ఎంఎంఎస్ ద్వారా రోజుకు మూడుసార్లు ఫొటోస్కానింగ్ విధానం అమలుతో కూలీలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించారు. పథకంలో తరుచూ పేరు మార్పులు, సిస్టమ్ మార్పులు తమకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఫొటోస్కానింగ్ విధానంలో కనురెప్పల గుర్తింపు సరిగా పనిచేయక పోవడం వలన హాజరునమోదులో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. చేసిన పనికి తక్షణమే వేతనాలు చెల్లించాలని కూలీలు డిమాండ్ చేశారు. తనిఖీ చేసిన అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

## పాఠశాల, కళాశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్6,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల, కళాశాల బస్సు డ్రైవర్లకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకొని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు, వాహనాల భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. డ్రైవర్లకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అన్ని విద్యాంసస్థలు తమ బస్సుల నిర్వహణ, డ్రైవర్ల ప్రవర్తన, భద్రతా ప్రమాణాలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశిం చారు. విద్యార్థుల భద్రతను కాపాడడంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.




## ఆర్లగడ్డ తండాలో కొత్త రేషన్‌షాప్ ప్రారంభం

**మరిపెడ,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



మరిపెడ మున్సిపాలిటిలో 15వ వార్డు పరిధిలోని ఆర్లగడ్డ తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్‌షాపును సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని దశాబ్ధాలుగా తండా వాసులు రేషన్‌బియ్యం కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న దుకాణాలను వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కృషితో ఆ సమస్యలు పరిష్కారం అయ్యాయని పెర్కొన్నారు. పేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేపడుతుందని తెలిపారు. కౌన్సిలర్లు రమేష్, తిరుపతి, సురేష్, నీలాలచ్చిరాం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దిన్, బంక ప్రమోద్, లక్ష్మణ్, రవి, నవీన్, నరేష్, శంకర్, ఇంచార్జ్ డీలర్ గంధం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**బయ్యారం,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో సింగారం-2 కాలనీలో కొమరి దుర్గాప్రసాద్ నూతన ఇందిరమ్మ ఇంటిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌తో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రతి అర్హునికి ఇల్లు అదేలా ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్ల సురేష్, బాలరాజు, రవి, వీరభద్రం, సతీష్, ఉపేందర్, ప్రశాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గునిగంటి కమలాకర్

**చిన్నగూడూరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:**

చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్‌ను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించింది. దీంతో గ్రామస్థులు, మండల, జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## బాధితురాలి ఇంటి వద్దనే కేసు నమోదు చేసిన ఎస్సై

**గార్ల,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



తమ కుమారుడు ఇంటి మీద దాడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయగా బాధితురాలి ఇంటి వద్దనే కేసు నమోదు చేసిన ఘటన సోమవారం మండలంలోని బుద్దారం తండాలో జరిగింది. వివరాల్లోకి వెళితే పోలీస్ స్టేషన్‌కు అందిన సమచారం మేరకు బుద్దారం తండా గ్రామంలో వాంకుడోతు బద్రి ఇంటిని సందర్శించి పరిశీలించినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. బాధితురాలు తమ కుమారుడు తమపై దాడి చేయడమే కాకుండా ఇంట్లో సామాగ్రి టీవీ, కూలర్ లను ధ్వంసం చేశాడని వాటి విలువ రూ.20వేలు ఉంటుందని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బాధితురాలికి కేసు నమోదు ప్రతిని అందజేశారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడైనా బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ధరఖాస్తు చేసుకోలేని పక్షంలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిస్తే బాధితుల ఇంటి వద్దకే వచ్చి కేసు నమోదు చేసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**బయ్యారం,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని సహాయం కోసం ధరఖాస్తు చేసుకున్న బానోత్ యామిని 16వేలు, భూక్య స్వప్న 39వేలు, బుర్ర సతీష్ 18వేలు, కుమ్మర మౌనిక 10.500, రంగు సారయ్య 60వేలు, కొత్తపల్లి ఉత్తరమ్మ 15వేలు, పసుపులేటి నరసింహాయ్య 23.500, తక్కడపల్లి పద్మ 29వేలు, 8మందికి సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య, సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకస్మిక అనారోగ్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికంగా ఆదుకుంటుందని కోరం కనకయ్య తెలిపారు. బోడ సాయికృష్ణ, ఉదయ్, వార్డు సభ్యులు సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశిని రాంబాబు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**బయ్యారం,ఏప్రిల్6,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశిని రాంబాబు తండ్రి దేశిని కొమరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌తో కలసి బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాంబాబు కుటుంబానికి పార్టీ తరుపున ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఇనుగుర్తి మండలంలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి రావడం తథ్యం : మండల అధ్యక్షులు దుంపల సందీప్**

ఇనుగుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఇనుగుర్తి మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు సోమవారం నాడు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు చిన్నముప్పారం తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను చేపట్టారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు దుంపల సందీప్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను సగర్వంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని, దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలెపల్లి వెంకటేశ్వర్లు, చీన్యా తండా ఉపసర్పంచ్ గుగులోతు సురేందర్ కవిత, కుల్ల వెంకన్న, మండల కార్యదర్శి వల్లంల రాజేందర్, సురేష్, నేలకొండ విశ్వకర్మ, ఒరుగంటి రామస్వామి, జనరల్ సెక్రటరీ బాలరాజు, గోన శీను, రావన్నమైన స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు. చిన్నముప్పారం గ్రామంలో బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో స్టేట్ కిసాన్ సెల్ వైస్ కన్వీనర్ కాలేరు నేతాజీ ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా నాయకులు భోగ అనిల్ మాట్లాడుతూ.. పార్టీ ఘనమైన చరిత్రను కార్యకర్తలకు వివరించారు.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల జనరల్ సెక్రటరీ కామినేని బాలరాజు, సెక్రటరీ గోనె శ్రీనివాస్, గణపురం అశోక్, కదిరే అశోక్, కారుపోతుల అరుణ్, రాయిలి రాము, అరుణ్ తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల రక్షణలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

**సర్కారు బడిని బాగు చేసుకుందాం: వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ రావు ఆందోళన**

**పాఠశాలల అభివృద్ధికి గ్రామస్తులు ముందుకు రావాలని వక్తల పిలుపు**

ఇనుగుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ తక్కల్లపల్లి రవీందర్ రావు స్పష్టం చేశారు. మండల కేంద్రమైన ఇనుగుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు గ్రామ విద్యా కమిటీ అధ్యక్షులు దార్ల రామ్మూర్తి ఆధ్వర్యంలో 'మనబడిని బాగు చేసుకుందాం' అనే అంశంపై గ్రామస్తులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుండటం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ దిశగా లోతుగా ఆలోచించి, ప్రభుత్వ బడులను రక్షించుకునేందుకు బాధ్యతగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఎంఈఓ రూపా రాణి, దిశ కమిటీ సభ్యులు బాబురావు, టి. కృష్ణమాచార్యులు, దార్ల రామ్మూర్తి తదితరులు ప్రసంగించారు. తల్లిదండ్రులు కేవలం పిల్లలను బడికి పంపి ఊరుకోకుండా, క్రమం తప్పకుండా పేరెంట్స్ సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి తమ పిల్లల చదువుల గురించి, వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా రాబోయే వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక విద్యాబోధన అందించేందుకు, అలాగే బడి అభివృద్ధికి దాతలు, గ్రామస్తులు తమవంతు ఆర్థిక, నైతిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు గంజి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కొట్టం రాము, గంజి రాజేందర్ రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యజమానుల, డ్రైవర్ల బైండోవర్

నెల్లికుదురు ఏప్రిల్ 6 ప్రభాత వార్త :

మండలంలోని బ్రాహ్మణ కొత్త పల్లి ఆకేరువాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న పదిమంది ట్రాక్టర్ యజమానుల తో పాటు డ్రైవర్లను స్థానిక తహసిల్దార్ చందా నరేష్ ఎదుట బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపారు వీరు ఎలాంటి అనుమతులు లేకుండా సోమవారం ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు సిబ్బందితో తనిఖీ చేయగా పట్టుబడ్డారని ప్రభుత్వ నిబంధనల మేరకు వారి వాహనాల పత్రాలను పరిశీలించి తగు జరిమానా విధిస్తూ ఇకపై అక్రమంగా ఇసుక తరలించకుండా ఒక్కొక్కరికి రెండు లక్షల జరిమానా చెల్లించే విధంగా ముందస్తు బైండోవర్క్ చేసినట్లు తెలిపారు



# విధుల్లో చేరిన నూతన కార్యదర్శులు

నెల్లికుదురు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలకు కేటాయించబడిన 23 మంది నూతన పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ చేసి విధుల్లో చేరినట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు వారికి కేటాయించిన గ్రామాలలో విధులను నిర్వర్తించవలసిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో ఉన్న సమస్యలను సర్పంచ్లను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని వారికి సూచించారు

# వారాంతపు సంత ను ప్రారంభించిన సర్పంచ్

గణపురం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

గణపురం వారాంతపు సంత 2026 27 ఆర్థిక సంవత్సరం సందర్భంగా నూతన టెండర్ పూర్తి కావడంతో సోమవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. వారాంతపు సంత నూతన టెండర్ ను రూ.4 లక్షల 77 వేలకు మండల కేంద్రానికి చెందిన తిక్క సంపత్ దక్కించుకున్నారు. అందులో భాగంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్, దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, సైదులు పాష, ఎస్.కె జానీ పాష తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# కార్మిక హక్కుల సాధనే బీటీఆర్ కు నిజమైన నివాళి : సీఐటీయూ

**ఇనుగుర్తిలో ఘనంగా కామ్రేడ్ బి.టి. రణదీవే 36వ వర్ధంతి**

ఇనుగుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:



ప్రముఖ కార్మిక నాయకుడు, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి.టి. రణదీవే (బీటీఆర్) 36వ వర్ధంతి వేడుకలను ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్న బస్టాండ్ సెంటర్ వద్ద సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు ఆధ్వర్యంలో బీటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జల్లే జయరాజు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడు బీటీఆర్ అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ, కార్మికులను ఏకం చేసి ప్రజాసంఘాలను బలోపేతం చేశారని గుర్తుచేశారు. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూను స్థాపించి, వారికి అండగా నిలిచారని తెలిపారు. బీటీఆర్ ఆశయ సాధన కోసం, కార్మికుల హక్కులను కాపాడటం కోసం రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, సీఐటీయూ ప్రజానాట్యమండలి నాయకుడు చెట్టెబోయిన యాకన్న, ఆశా వర్కర్లు స్వరూప, రాధ, సుజాత, బి.వి. లక్ష్మి, పద్మ, లలిత, సీనమ్మ, రజిత, ఆశ, సునీత, బుజ్జి, మంజుల, మల్లిక, విజయ తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చిన అక్షయపాత్ర

**ఇనుగుర్తిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై కరుణాకర్, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్**

ఇనుగుర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

వేసవి తాపం నుండి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు సోమవారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ సభ్యులు చిన్నాల ప్రశాంత్, చెడుపాక రఘు, గుజ్జునూరి లక్ష్మయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్, సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, పశువుల వైద్యుడు డా. రవీందర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏర్పాటు చేసిన ఈ మంచినీటి సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, వద్దిరాజు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు నద్దునూరి ప్రశాంత్, దొడ్డ రాములు తదితరులు పాల్గొన్నారు.



## కదం తొక్కిన నియోజకవర్గ సాధన జేపీసీ

**గూడూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

గూడూరు ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలన్న డిమాండ్ తో ఆవిర్భవించిన జేపీసీ తన ఉద్యమ కార్యాచరణలో మరో ముందడుగు వేసింది. మండల స్థాయిలో విస్తృత సమావేశం నిర్వహించి పాలకులకు తమ గళం వినిపించింది. ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశాల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రవేశపెట్టనున్న క్రమంలో అన్ని రాష్ట్రాల్లో ఆయా స్థానాలు పెరిగే అవకాశం ఉన్నందున గతంలో సమితి, తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరు ను ఈసారి అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలన్న డిమాండ్ ను స్థానిక నాయకత్వం తెరమీదికి తెచ్చింది. ఈ డిమాండ్ ను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల దృష్టిలో పెట్టి నియోజకవర్గాన్ని సాధించుకునే ఉద్యమానికి శ్రీకారం చుట్టాలనే లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాలన్నీ ఏకమై జేపీసీగా ఏర్పడ్డాయి. ఇందు కొరకు పది రోజుల క్రితం నిర్వహించిన తొలి రౌండ్ టేబుల్ సమావేశం వేదికగా నిలవగా ప్రాథమికంగా కొన్ని ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. . సమావేశానంతరం ప్రధాన రహదారిపై తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లోని కొమరం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు. గూడూరును నియోజకవర్గం చేయాలని నినదిస్తూ తహసిల్ కార్యాలయం వరకు తమ ర్యాలీని కొనసాగించి అక్కడ తహసిల్దార్ నాగభావానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ మేరెడ్డి సురేందర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు చల్ల లింగారెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, లింగాల సుధీర్ రెడ్డి, కత్తి స్వామి, వేం వెంకటకృష్ణారెడ్డి, నునావత్ రాధ, గుగులోతు సుచిత్ర, ఎండి కాసిం, వాంకుడోత్ కొమ్మాలు, చెల్పూరి వెంకన్న, జోగ రణధీర్, బీరం శ్రీపాల్ రెడ్డి, నూకల సురేందర్, ఉపేందర్, చిట్టే వెంకటేశ్వర్లు, సంపత్ రావు, బ్రహ్మాచారి, కటార్ సింగ్, సమ్మక్క, పింగిలి శ్రీనివాస్, చిర భిక్షపతి, బెజ్జం రమేష్, బోడ ఎల్లయ్య, చంటి స్వామి, అర్రెమ్ వీరస్వామి, యాకాంబరం, పద్మ, శ్రీను, వీరన్న సైదులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి రగ్బీ కి హర్షవర్ధన్

**గూడూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



మండలంలోని అయోధ్య పురం హైస్కూల్ విద్యార్థి హెచ్ హర్షవర్ధన్ ఈనెల 8, 9, 10 తేదీలలో ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ రగ్బీ క్రీడలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. జనవరిలో డిడిహెచ్ డోర్నకల్ లో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలో ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. కాగా హర్షవర్ధన్ ను సోమవారం పాఠశాల హెచ్ఎం, ఇన్చార్జి ఎంఈఓ రవికుమార్ తోపాటు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## ప్రియుడి ఇంటి ముందు బైఠాయింపు

**గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

తనను నాలుగేళ్లుగా ప్రేమించి పెళ్లి విషయానికి వచ్చేసరికి మొఖం చాటేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ యువతి తన ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన సంఘటన మండలంలోని గుండెంగ శివారు వాగ్య తండాలో సోమవారం జరిగింది. వాగ్య తండాకు చెందిన రఘురాం అనే యువకుడు తనను కొన్నేళ్లుగా ప్రేమించి ఇప్పుడు పెళ్లికి నిరాకరిస్తున్నాడని ఆరోపిస్తూ కేసముద్రం మండలానికి చెందిన యువతి సోమవారం ఆ యువకుడి ఇంటి ముందు బైఠాయించింది. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే తండాకు వెళ్లి ఆ యువతికి నచ్చచెప్పి దీక్షను విరమించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**కేసముద్రం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

మండలం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ శిబిరాన్ని సందర్శించి వాలంటీర్లకు మార్గనిర్దేశం చేయగా, మరోవైపు గ్రామస్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య సేవలు అందించారు. జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందుతుందని, సమాజంలో ఉన్న మంచిచెడులను గుర్తించి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు. యువత సెల్ఫోన్లకు బానిస కాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాలంటీర్లు సాధారణ విద్యార్థులతో పోలిస్తే సమాజంపై ఎక్కువ బాధ్యతతో ఉండాలని ఆయన కొనియాడారు. వైద్య శిబిరంలో 50 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు కేసముద్రం పి హెచ్ సి వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి.రాజు మాట్లాడుతూ ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, యువత రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి శిబిరాన్ని అభినందిస్తూ గ్రామ ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తోందన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పి ఓ డా. జి. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు వీధులను శుభ్రం చేశారు.


## సిఐటియు ఆధ్వర్యంలో రణదీవే వర్ధంతి

**కేసముద్రం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



కేసముద్రం మున్సిపాలిటీ లోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో కార్మిక ఉద్యమ నాయకుడు సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్. బి టి రణదీవే 36వ వర్ధంతిని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలచంద్ర త్రయంబక్ రణదీవే 19 డిసెంబర్ 1904లో జన్మించారని, చిన్నతనం నుండి స్థానికంగా కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించేవారనీ కమ్యూనిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరించి కార్మికులను ఏకం చేసి ప్రజాసంఘాలను బలోపేతం చేసినారని కార్మికుల హక్కుల కోసం సిఐటియు కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఆయన ఎన్నికయ్యారని కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కులు సాధించడంలో ముఖ్య భూమిక పోషించేవాడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్మిక హక్కులను కాపాడడం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర విజయ కోమల మల్లీశ్వరి సునీత దేవేంద్ర పూలమ్మ సుజాత నాగమణి సుజాత సరిత లావణ్య స్వరూప అనిత నాగమణి రమ జ్యోతి శిరీష అలీమా సువర్ణ పుష్ప పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతన్నలు కన్నీరు మున్నీరు



**కేసముద్రం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో గాలి దుమారంతో అకాల వర్షంతో మార్కెట్లో మరియు కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్న ఇతర పంటలు తడిచి ముద్దయ్యాయి. దీనితో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. ఆరుగాలం అప్పులు తెచ్చి రాత్రనక పగలనక కష్టపడి పండించిన పంటలు తీరా మార్కెట్కు తీసుకొస్తే గాలి దుమారం వర్షంతో ధాన్యం కలిసి ముద్దయ్యాయని రైతులు కన్నీరు మునిరవుతున్నారు. రైతన్నలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు




## డిసిసి కార్యదర్శిగా శివరాత్రి సంపత్

**గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా గూడూరు శివారు వడ్డెర గూడెం గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్ నియామకమయ్యారు. డిసిసి కార్యవర్గ విస్తరణలో భాగంగా చేపట్టిన నియామకాల్లో ప్రధాన కార్యదర్శులలో ఒకరిగా సంపత్ కు చోటు దక్కింది. కాగా ఈ నియామకానికి సంబంధించి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా తన నియామకానికి సహకరించిన డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ తో పాటు ఎంపీ, ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి శివరాత్రి సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

## భీముని పాదం రోడ్డు బాగు చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండలంలోని భూపతి పేట గ్రామం నుండి ప్రముఖ సందర్శన స్థలంగా అభివృద్ధి చెందిన భీముని పాదం జలపాతం వరకు శిధిల దశలో ఉన్న రోడ్డును బాగు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ డివిజన్ నాయకుడు ఈరేలి మల్లేష్ డిమాండ్ చేశారు. సీతానగారం గ్రామంలో సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఈ రోడ్డు దుస్థితి ఇలాగే ఉంటున్నదని, భీముని పాదం సందర్శన కొరకు వచ్చేవారు ఈ రోడ్డుపై నరక యాతన అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఈ మార్గంలో సీతానాగారం, రెడ్డిపల్లి, కొమ్మలవంచ గ్రామాలతో పాటు వాటి పరిసరాల్లో ఉన్న పలు తండాలకు కూడా ఈ రోడ్డు ఉపయోగంలో ఉందని అన్నారు. శిథిలమైన రోడ్డును పునరుద్ధరించే దిశగా ఏళ్ల తరబడిగా పాలకులు దృష్టి సా రించకపోవడం విశారకరమన్నారు. ఇప్పటికైనా వెంటనే ఈ రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గూడూరు మండలంలో జరుపుకున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న బిజెపి గద్దె వద్ద నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు తోపాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని బొద్దుగొండ, అయోధ్యాపురం గ్రామాల్లో కూడా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండాలు ఎగురవేశారు. బొద్దుగొండలో బిజెపి రాష్ట్ర నాయకుడు యాప సీతయ్యతో పాటు చిక్కుల వెంకన్న, అయోధ్య పురంలో బూరుగు సాయికుమార్, పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధానికి తీర్మానం

**గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



తమ గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని ఏకగ్రీవంగా గ్రామస్తులందరూ తీర్మానించి తమ ప్రత్యేకతను చాటుకున్న సంఘటన మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్ సోలం రాధాసాగర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల సభ్యులు సోమవారం సమావేశమై గ్రామంలో మద్యపానం నిషేధం పాటించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. దీనిని ఉల్లంఘించి ఎవరు వ్యవహరించిన రూ. 50 వేలు జరిమానా విధించేందుకు నిర్ణయిస్తూ తీర్మానించారు. ఆ తీర్మానాన్ని గ్రామ సర్పంచ్ కు అందజేశారు.

# రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**-సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలి**

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**



మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్6,ప్రభాతవార్త: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి మాట్లాడుతూ ఈ సీజన్‌లో 2.60మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. వచ్చేవారం నుండి జిల్లాలో కొనుగోలు ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, కూర్చిలు, వైద్య శిబిరాలు కల్పించడం జరుగుతుందన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా గన్నీసంచులు, టార్పలిన్‌లు, వెయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని రవాణ చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక చేపట్టాలన్నారు. జిల్లాలో ఐకెపి ద్వారా 52, ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ ద్వారా 143, గిరిజన కార్పోరేషన్ కోపరేటివ్ సంస్థ 8, మెప్మా 1, మొత్తంగా 204కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిఎస్ఓ రమేష్, సివిల్ సప్లై డీఎం నర్సింహరావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, ఏడిఏ మురళి, డియంహెచ్‌వో రవిరాథోడ్, విజయ, అన్ని విభాగాల సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు వినతి

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌కు సర్పంచ్ సరిత విజ్ఞప్తి**

మహాదేవపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో గోదావరి పుష్కరాల సందర్భంగా శాశ్వత పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాళేశ్వరంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మద్దులపల్లిలోని గోదావరి తీరాన అతి పురాతనమైన మల్లన్న ఆలయం ఉందని, ఈ క్షేత్రానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 6 వరకు జరగబోయే గోదావరి నది పుష్కరాల దృష్ట్యా, భక్తుల సౌకర్యార్థం ఇక్కడ పుష్కర ఘాట్లను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. అలాగే మల్లన్న ఆలయ అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు.సర్పంచ్ విన్నపంపై ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, తగిన నివేదిక అందజేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును ఆదేశించారు. పుష్కరాల నాటికి భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆహార ప్రమాణాలు పాటించడం అందరి బాధ్యత

**ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో పనిచేస్తున్న ఆహార నిర్వహణ సిబ్బందికి మరియు ఐసిడిఎస్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 150 మంది పాల్గొన్నారు. శిక్షణలో ఆహార భద్రత ప్రమాణాలు, పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత, ఆహార పదార్థాల సురక్షిత నిల్వ విధానాలు, వంట సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది. పిల్లలు మరియు విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచడం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. అదేవిధంగా, భూపాలపల్లి ఐడీఓసీ వద్ద ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేయబడినవి. ఈ సర్టిఫికెట్ల ద్వారా కేంద్రాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించబడేలా సహకారం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ...ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించడం ప్రతి ఆహార నిర్వాహకుడి బాధ్యత అని, ఈ శిక్షణ ద్వారా వారికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు.

## కరాటే శిక్షణతో విద్యార్థినులకు ఆత్మరక్షణ మెళకువలు

**- పాఠశాల హెచ్ఎం ఉప్పలయ్య**

జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :



జనగామ మండలంలోని చౌడారం జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమం ప్రధానో పాధ్యాయులు మిట్టపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఒరుగంటి సంతోష్ కుమార్ విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. ఈ శిక్షణలో విద్యార్థినులకు ఆపద సమయాలలో తమను తాము రక్షించు కొనేందుకు ఆత్మరక్షణ విద్యలో మెలుకువలతోపాటు, పంచులు, కిక్కులు, బ్లాక్స్, కటాస్ తదితర అంశాలలో శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, వేణుగోపాల్, మనోజ్, సత్యనారాయణ, శ్రీధర్, మంజుల, బాలమల్లయ్య, రత్నాదేవి, రాహుల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 80 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు.కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డీఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10నుండి ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంకరి జ్యోతి తెలిపారు. ఈ పరీక్షలు రోజుకు రెండు విడతలుగా నిర్వహించబడతాయని, ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రెండవ విడత జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో పరీక్షలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విద్యార్థులు ముందుగానే పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కేయూ లైబ్రరీలో పుస్తక ప్రదర్శన

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో ప్రపంచ భూగర్భ శాస్త్రవేత్తల దినోత్సవం సోమవారంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకపుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూగర్భశాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ ఆర్.మల్లికార్జునరెడ్డి హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయ బాధ్యతలను విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఇన్‌చార్జ్ డాక్టర్ బి.రాధిక రాణి సమర్థంగా నిర్వహించారు. ఈసందర్భంగా భూగర్భ శాస్త్రానికి సంబంధించిన ఓపెన్ యాక్సెస్ వనరులను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ పి.స్వామిశరణ్, డాక్టర్ ఎన్.శ్రీధర్ పాల్గొన్నారు. తేజావత్ జావేర్, గ్రంథాలయ సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, భూగర్భ శాస్త్ర గ్రంథాలయ శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భశాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు, విద్యార్థుల్లో పరిశోధనాభిరుచిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రశాంత్ కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి కల్లేపల్లి ప్రశాంత్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కల్లేపల్లి ప్రశాంత్ ఇంపాక్ట్ ఆఫ్ రిజర్వేషన్స్ ఆన్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ – ఎ స్టడీ అనే అంశంపై విభాగ ఆచార్యులు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ కల్లేపల్లి ప్రశాంత్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఐదుశాతం ఆస్తిపన్నులో రాయితీ

## ముందస్తుగా చెల్లించే వారికి అవకాశంఎర్లీ బర్డ్ స్కీంపై విస్తృత ప్రచారంఏప్రిల్ చివరి వరకు గడువు

( పరకాల ప్రభాతవార్త )

ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపు(ఎర్లీ బర్డ్ స్కీం)లకు మున్సిపల్ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం రాయితీని కల్పిస్తోంది. ఇంటి పన్ను నూరు శాతం వసూలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. స్పెషల్ డ్రైవ్‌లతో ప్రజల నుంచి ట్యాక్సులు వసూలు చేస్తున్నారు. సకాలంలో పన్నులు చెల్లించేలా ప్రజలను చైతన్య పరుస్తున్నారు.పన్నులను ముందస్తుగా చెల్లించే వారికి రాయితీ కల్పిస్తున్నాయి. పన్నులో 5శాతం రిబేటు ఇస్తున్నారు. 202627 ఆర్థిక సంవత్సరానికి ఇంటిపన్ను ఇప్పుడే చెల్లిస్తే ఐదు శాతం తగ్గిస్తున్నారు. ఈ అవకాశం ఏప్రిల్ 30తో ముగియనుంది. ఈ స్కీంపై ప్రచారానికి మున్సిపాలిటీ అధికారులు కృషి చేస్తున్నారు

### ఏప్రిల్ 30 వరకే..



.నివాస గృహాలు, వాణిజ్య సముదాయాల పన్నుల ముంద స్తు చెల్లింపునకు సంబంధించిన ఈ ఆఫర్ ఏప్రిల్ 30 వరకే వర్తిస్తుంది. ఆస్తి పన్ను రూ. లక్ష చెల్లించే వారికి రూ. 5 వేలు తగ్గింపు, రూ. వెయ్యి ఉంటే రూ. 950 చెల్లించాలి

### పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం.

..ముందస్తు ఆస్తిపన్ను చెల్లించి 5శాతం రాయితీని పొందేందుకు మున్సిపల్ శాఖ అవకాశం కల్పించింది. దీనిని పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలి. రాయితీ గురించి పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం. బిల్ కలెక్టర్లు ఇంటింటికీ వెళ్లి ఆస్తి పన్ను దారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సదావకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

# ఫీజుల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి

పరకాల ఏప్రిల్ 6 (ప్రభాత వార్త )

రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ మధ్యతరగతి తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజోద్దీన్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే 30 శాతం నుంచి 40 శాతం వరకు ఫీజులు పెంచడం అమానుషమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యాసంస్థలు లాగా కాకుండా కార్పొరేట్ వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు. ఎటువంటి నియంత్రణ లేకుండా 30శాతం నుండి 40 శాతం మేర ఫీజులు పెంచడం వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను చదివించుకోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని తెలిపారు. పుస్తకాలు, యూనిఫాంల పేరుతో చేస్తున్న అదనపు దోపిడీకి అంతు లేకుండా పోతోందన్నారు.రాష్ట్ర విద్యాశాఖ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోనే ఉన్నప్పటికీ, ప్రైవేట్ యాజమాన్యాల ఆగడాలను కట్టడి చేయలేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.రాష్ట్రంలో తక్షణమే పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేసి, పాఠశాల యాజమాన్యాలు తమ ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ నుంచి తల్లిదండ్రులను కాపాడాలని,ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

పరకాల ఏప్రిల్ 6 (ప్రభాతవార్త )

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిం దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. శనివారం బీజేపీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ అధ్యక్షుడు గదుల నిరంజన్ ఆధ్వర్యంలో మార్కెట్ రోడ్, పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ దేశ సేవే లక్ష ్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిందన్నారు. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో మాత్రమే ప్రస్థానం ప్రారంభించిన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన బలం పెంచుకుందని తెలిపారు.ఆ తర్వాతి దశల్లో అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీజేపీ తన సత్తాను చాటిందన్నారు. అనంతరం నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అఖండ విజయాలను సాధిస్తూ, పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపుతోందని అన్నారు.బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త దేశం ముందు పార్టీ తర్వాత స్వయం చివర అనే భావంతో, పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజలకు చేరువ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.45 సంవత్సరాలు పూర్తి చేసుకుని 46 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న పార్టీ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, అనంతరం 1980లో ముంబైలో



అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంత బలం, క్రమశిక్షణ గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. విశాలమైన సభ్యత్వ బలం, దాదాపు 21 రాష్ట్రాల్లో ప్రభుత్వాలతో భారతీయ రాజకీయాల్లో శక్తివంతమైన శక్తిగా అవతరించిందన్నారు. ఈ అభివృద్ధి పార్టీపై, దాని నాయకత్వంపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును మలిచే ఒక శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పి జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న,కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయ్, ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి,రాష్ట్ర నాయకుడు కాచం గురు ప్రసాద్, జిల్లా నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, గండ్ర నరేష్ రెడ్డి,మార్తా బిక్షపతి, దంచనాల సత్యనారాయణ, వేముల సదా రాణి ఆంజనేయులు, బిజెపి నాయకులు పిట్ట కిషోర్ , బీరం రాజిరెడ్డి, కానుగుల గోపీనాథ్,కాగితపు చంద్రమోహన్, సంగా నరేష్, దామ సతీష్, ముత్యాల దేవేందర్, దాసరి వెంకటేశ్వర్లు, చిద్రిక అశోక్, పల్లె బోయిన భద్రయ్య,వేముల అశోక్, సారంగ నరేష్, బాసాని సోమరాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 6:

ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "నేషన్ ఫస్ట్ – పార్టీ నెక్స్ట్ – సెల్ఫ్ లాస్ట్" అనే నినాదంతో బీజేపీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష ్యంగా అంత్యోదయ విధానంతో, ఏకాత్మక మానవతావాదాన్ని ఆచరణలో పెట్టి, ఆర్థిక–సాంస్కృతిక జాతీయవాదాన్ని సిద్ధాంతంగా తీసుకొని దేశవ్యాప్తంగా పార్టీ విస్తరిస్తోందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష ్యంగా దేశహితం కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త, నాయకుడు, మద్దతుదారులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని గూడేప్పాడ్, పెంచికలపేట, పెద్దాపూర్, అక్కంపేట, చౌల్లపల్లి, నాగయ్యపల్లి గ్రామాల్లో కూడా బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, చౌల్లపల్లి సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు ఇర్సుడ్ల సదానందం, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, నాయకులు బయ్య రాజు, బయ్య పైడి రవ్వ, శివప్రసాద్, బీజేవైఎం నాయకుడు ఊగ సాయికృష్ణ, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, పీసాల సాంబయ్య, కార్యదర్శి వజ్ర రవికుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, సోషల్ మీడియా కన్వీనర్ బలభద్ర దినేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన కౌన్సిలర్



పరకాల ఏప్రిల్ 6 (ప్రభాత వార్త

)పట్టణంలో అకాల మృతిచెందిన కుటుంబానికి 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి నిత్యవసర సరుకులు అందజేశారు. పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొయ్యడ వేణు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు అందజేయడంతో పాటు ఆర్థికంగా సహాయం చేసి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కష్టకాలంలో తోడుగా నిలిచిన కౌన్సిలర్ పూర్ణాచారికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలుస్తూ తన దయార్ద్ర హృదయాన్ని చాటుకుంటున్నారని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వేణు కుటుంబ సభ్యులు తండ్రి ప్రభాకర్, తల్లి స్వరూప,అన్న రాజు, నాగరాజు, రామగిరి సత్యం,మరియు పెగడ ధనుంజయ, దాసరి వెంకన్న,వావిలాల రవీందర్, దాసరి రవి, క్యాతం రమేష్, సంఘ పురుషోత్తం, సంఘ నరేష్, సంఘ ప్రభాకర్, మంత్రి చక్రపాణి, పిట్ట అనిల్, శ్రీనివాస్, కూర శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అశోక కాలనీలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం



ఏప్రిల్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57వ డివిజన్ పరిధిలోని అశోక కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, సతీమణితో నాయిని నీలిమ రెడ్డి తో కలిసి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీ పెద్దలు, భక్తులు ఏకమై, ఆత్మీయతతో ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి అనుగ్రహంతో కాలనీ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు బలమైన ఉద్యమ పోరాటాలు

ఏప్రిల్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:కార్మికుల హక్కుల సాధనకు ఏఐటీయూసీ బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. . వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపెల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి వారిని ఏఐటీయూసీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు టీఎస్ జెన్కో, టీఎస్ ట్రాన్స్కో, డిస్కామ్‌లలో కాంట్రాక్ట్, ఆర్జెంటిఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ మేలుకోల్పులు, రెగ్యులరైజేషన్, సేఫ్టీ, ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్ వంటి హక్కుల సాధనకు ఏఐటీయూసీ బలమైన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఏఐటీయూసీ ద్వారా ఐక్య పోరాటం ద్వారా కార్మికుల హక్కులు సాధించడం లక్ష ్యమని వెల్లడించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్ మాట్లాడుతూ ఈ చేరికతో తెలంగాణ విద్యుత్ రంగంలో కార్మికుల ఐక్యత మరింత బలపడిందని, త్వరలోనే రాష్ట్రవ్యాప్త సమ్మెలు, డెప్యూటేషన్లు, న్యాయపోరాటాలు చేపట్టనున్నట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, వరంగల్ ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్, అర్జెంట్ !! ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు, రీజినల్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, ఆర్. రవీందర్, రాపాక రవీందర్, కే. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పేదలకు అండగా ఉంటా

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజ సూర్య



**మంగపేట ఏప్రిల్6, ప్రభాతవార్త.** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ కుంజ సూర్య బోర్ నర్సాపూర్ గ్రామంలో వికలాంగుడు గా ఉన్నటు వంటి జనగం రాజు కుమారుడు జనగం అయ్యప్ప కి పింఛన్, మరియు ఆర్థిక సహాయం చేసి మీకు పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటదని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, ములుగు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, ములుగు జిల్లా అసెంబ్లీ ప్రెసిడెంట్ సుమన్ రెడ్డి, మంగపేట మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ భుక్యా కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం

### గోవిందరావుపేటలో జెండా ఆవిష్కరణ



**గోవిందరావుపేట: ప్రభాతవార్త.** భారతీయ జనతా పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును మలిచే శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా నిలుస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ అన్నారు. పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, తేజ రాజు, సీనియర్ నాయకులు ధర్మారావు, మంజ నాయక్, మెరుగు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బెల్లంపల్లి మురళి, జీవన్ అశోక్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు బెల్లంపల్లి కృష్ణమోహన్, బూత్ అధ్యక్షుడు పూజారి శీను తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితురాలికి అప్పగింత

### పసర రెండవ ఎస్సై నాగరాజు.




**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామంలో గత ఆరునెల క్రితం చంద్రకళ తన ఫోన్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ నాగరాజు సి. ఈ. ఐ ఆర్. పోర్టల్ ద్వారా చరవానిని గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. పోలీసులు చేసిన సత్వర చర్యలకు చంద్రకళా సంతోషం వ్యక్తం చేశారు. పోలీసులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పౌరుల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి చేస్తున్నారని ఈ సంఘటన చాటిచెబుతోంది. పోలీసుల సేవలకు చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలోఏ. ఎస్.ఐ. కాంతారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోండి

### తాటి కృష్ణ ఇకనైనా నువ్వు మాట్లాడటం నేర్చుకో అని హెచ్చరించిన గుమ్మడి సోమయ్య.



**మంగపేట ఏప్రిల్6, ప్రభాతవార్త.** మీరు నిజంగా మేడారం పూజారి సిద్దబోయిన రమేష్ కుమారుడు గాయాలను చూసి చలించిపోయి వరా మర్చించడానికి వెళ్తే ఆ బాలుడిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేయాలి కానీ విమర్శించడం దేనికి. కేవలం మీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ఏ రాజకీయ లబ్ది కావాలని కోరుకుంటున్నారు చెప్పండి. లక్ష్మణ్ బాబుకు రాజకీయం చేయాలని లేకపోతే రమేష్ కుమారుడికి సహాయం చేసి రావొచ్చు కదా మంత్రి సీతక్కని విమర్శించడం దేనికి. ఒకసారి పూజారి రమేష్ కుటుంబాన్ని చూడండి, వాళ్ళు మీ బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను వేడు కుంటున్నారు దయచేసి రాజకీయం చేయకండి సీతక్క మాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు అని వేడుకుంటున్న మీరు వినట్లేదు. అంటే మీకు కావాల్సింది బాలుడికి న్యాయం కాదు రాజకీయ పబ్బం కావాలి మీకు, ఇప్పటికీ విలువలతో కూడిన రాజకీయం చేయడం నేర్చుకోండి. ప్రమాదవశాత్తు కిందపడి కాలు పోగొట్టుకున్న యువన్ నీ చూసి బాధపడకుండా ఎదురుదాడి చేస్తారా మీకు నిజంగా విలువలు అనేవి ఉంటే, ప్రమాదంలో కాలును కోల్పోయిన బాలుడి మీద బాధ ఉంటే వారికి ఏదైనా సహాయం చేయండి. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పందికొక్కుల్లాగ దోచుకుని తిన్న డబ్బులు బి.ఆర్.ఎస్. పార్టీ నాయకుల దగ్గరే బాగానే ఉన్నాయి కాబట్టి వారి కుటుంబాన్ని ఆదుకోండి. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండగట్టు జాతరకు పోయి వస్తున్న ట్రాక్టర్ బోల్తాపడి అరవై మంది చనిపోతే కనీసం వారి మృతదేహాలను కూడా చూడడానికి పోనీ మీ అప్పటి ప్రభుత్వం బాలుడి విషయంలో మొసలి కన్నీరు కారుస్తుందా. బాధలో ఉన్న కుటుంబం దగ్గరికి వెళ్ళి దారుణమైన రాజకీయాలు చేయడం కాదు తప్పును ప్రశ్నించండి కానీ ప్రతిదీ తప్పే అని ప్రజల మీద రుద్దకండి. ఏటూరునాగారం మండల అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న మీద ఎన్నో ఆరోపణలు చేశావు. మా వెంకన్న మీ లక్ష్మణ్ బాబు దగ్గర సహాయం తీసుకున్నాడా సరే ఇరుసవడ్ల వెంకన్న గురించి అన్ని మాట్లాడిన నీవు విలువలు మర్చి మాట్లాడావు కదా, తాటి కృష్ణ నిజంగా నీకు చిత్తశుద్ధి ఉంటే చేసిన సహాయం చెప్పుకుంటారా నీ విలువలు ఎక్కడికి పోయాయి, ఒక చేత్తో చేసిన సహాయం ఇంకో చేతికి తెలియొద్దు అంటారు కదా నువ్వు ఎలా మరిచావు విలువలు నువ్వు మా వెంకన్న గురించి మాట్లాడుతున్నావా అధికారం ఉన్న లేకపోయినా ఒక పార్టీని నమ్ముకుని బ్రతికే ప్రజల మనిషి వెంకన్న. నీలాగా పుటకొక వేషం వేసి, ఏ పార్టీ అధికారం వస్తే ఆ పార్టీలోకి పోలేదు. ఒకటే మాట ఒకటే పార్టీ వెంకన్నది. రాజకీయ లబ్ది కోసం ఎమ్మెల్యే పదవి కోసం పుటకొక పార్టీ మారినపుడే నీ విలువలు పోయినాయి. ఇప్పటికీ అయిన ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టండి, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తే బరాబర్ ప్రశ్నించండి అంతే కానీ ఏది పడితే అది నోటికి వచ్చినట్లు మాట్లాడి మసి పూసి మారేడు కాయ చేయాలని చూడకండి. ఒకరిని విమర్శించేటప్పుడు మన విలువల గురించి కూడా తెలుసుకొని మాట్లాడడం నేర్చుకోండి. మా వెంకన్న జోలికి ఇంకోసారి వస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పని తీరును చూపిస్తామని హెచ్చరిస్తున్నా.

## అగ్నికి ఆహుతి అయినా పామాయిల్ తోట.

### గోవిందరావుపేట, ప్రభాతవార్త

మండలంలోని రాంనగర్ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్‌కు చెందిన పామాయిల్ తోటకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారు. విషయం తెలుసుకున్న, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లకావత్ నరసింహా నాయక్ తోటను పరిశీలించగా, మోటరు, డ్రిప్ పైపులు, పాటరు మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. దీనివల్ల రైతుకు సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, హార్టికల్చర్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత రైతు మోహన్ రాథోడ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నేతలు



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారావత్ రాకేష్, మండల మీడియా కన్వీనర్ ఉట్ల పృథ్వీరాజ్, మలేష్ గౌడ్, సర్పంచ్ గాంధీ, సర్పంచ్ సీతారాం, వ్యగా, పున్నం రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అండగా కాంగ్రెస్ నాయకులు దేవేందర్

### ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 6:



మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ కు చెందిన పొట్లపెల్లి సంతోష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు ఆపరేషన్ కొరకు వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ సంతోష్ కు అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించి,మంత్రి సీతక్క కృషితో వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ తో మాట్లాడి బాధితుడికి ఆపరేషన్ చేయించి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడంతో , సంతోష్ మరియు సంతోష్ కుటుంబ సభ్యులు మంత్రి సీతక్కకు దేవేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, తెలియజేసి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు .

## ఎన్ఎస్ఎస్ వేసవి ప్రత్యేక శిబిరం ముగింపు

### నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 06




యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సోషల్ సైన్సెస్, జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) యూనిట్1 ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణప్రియ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త మారం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా సమాజంలోని దురాచారాలను తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులను మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హిస్టరీ టూరిజం విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ విజయబాబు, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ లింగస్వామి, వార్డు సభ్యుడు వాసుదేవ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మాతరి ఆనంద్, అధ్యాపకులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఒగ్గు సైదులు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కాసాని శ్రీనివాస్, డాక్టర్ అనితకుమారి, డాక్టర్ అరవింద్ నాగార్జున, అనిల్ కుమార్, వివేక్ , విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.